శ్లో॥ సువృష్టి స్సర్వదేశేషు సర్వ సస్యసమృద్ధయః ।
మధ్యదేశే సుభిక్షం స్సాద్రామేతు పశునాయకే ॥

తా॥ పశుపాలకుడు బలరాము డయినందున దేశ మందంతటను సస్యానుకూల వర్షములు కల్గి సస్యములు చక్కగా ఫలించును. మధ్యదేశమందు విశేషముగా సుభిక్షము పాడిపంటల సమృద్ధి యుండును.

స్థాన సంరక్షకుడు బలరాముని ఫలము :-

శ్లో॥ సువృష్టి స్సస్య వృద్ధిశ్చ మధ్యమం క్షేమ మేవచ ।
గోష్ఠాగార ప్రాపణంతు బలరామ కృతం యది ॥

తా॥ స్థాన సంరక్షకుడు బలరాముడయినందున పాడి పంటలు సమృద్ధిగా యుండును. ప్రాణికోటి క్షేమారోగ్యములు మధ్యమముగా నుండును ధరలు మధ్యమముగా యుండును.

ప్రత్యబ్ద యోగ పంచక ఫలము :- రవి మేషరాశి యందు ప్రవేశించుట వలన ఫలము :- ఈ సంవత్సరము చైత్ర శు॥ త్రయోదశి గురువారము తేది : 14-4-2022 రోజున ఉత్తర ఫల్గుణీ నక్షత్ర ధ్రువనామ యోగ కౌలవ కరణమునందు ఉదయము గంటలు 10-41 నిమిషములకు రవి మేషరాశి యందు ప్రవేశించినందున లోకమున అగ్నిభయములు, దుర్మార్గులు ప్రబలుట కలహములు ధాన్యాదుల ధరలు పెరుగుటయు సస్యానుకూల వర్షములు పాడిపంటల సమృద్ధియు వ్యాధిపీడలు అతివృష్టి యుండును.

ఆర్ద్రా కార్తే ప్రవేశ ఫలముః- ఈ సంవత్సరము జ్యేష్ఠ బ॥ నవమీ బుధవారము తేది : 22-06-2022 రోజున రేవతీ నక్షత్రము శోభననామ యోగము గరజి కరణము రాత్రి గంటలు 7-51 నిమిషములకు ఆర్ద్రా కార్తి ప్రవేశమయినందున వెల లధికము సస్యానుకూల వర్షము, పంటలధికము ఈతి బాధలు సుఖప్రాప్తియు వాయుపీడ యధికము రాజకీయ కల్లోలములు రాజయుద్ధము జనహాని ప్రజాక్షోభ యుండును. సుభిక్షము రాజులు శాంతయుక్తులై ప్రజాభీష్టముగా పరిపాలించెదరు. లోకమున శుభకార్యములు అధికముగా చేయుదురు పాడిపంటల సమృద్ధి ధరలు తగ్గును.

జ్యేష్ఠ ప్రతిపద్యుక్త భౌమవాసర ఫలము :-

శ్లో॥ దుర్భిక్ష యుద్ధామయ భీతి కచ్చలోకాస్సదాన్యోన్య నృపాశ్చ కృద్ధాః ।
దగ్ధం పుర గ్రామ వనం నగాశ్చ జ్యేష్ఠాది భూ సూను దినే మునీంద్రైః ॥

తా॥ దుర్భిక్షము యుద్ధము రోగముల వల్ల ప్రజలు భయ కంపితులగుదురు. రాజులు ప్రజలు పరస్పర విరోధము కల్గి యుందురు. పట్టణములు గ్రామములు వనములు పర్వతములు అగ్ని దగ్ధములగును. చోరులు దుర్మార్గులు ప్రబలుదురు. ప్రజలకు ధన మాన ప్రాణభంగములు కలుగును

ఆషాఢ శు॥ పంచమీ యిందు వాసర ఫలము :-

శ్లో॥ ఆషాఢ సిత పంచమ్యాం మిందు వారో యదాభవేత్ ।
సుభిక్షం క్షేమమారోగ్యం సువృష్టిశ్చ భవేద్ధ్రువమ్ ॥

తా॥ ఆషాఢ శు॥ పంచమీ సోమవారమైనందున సుభిక్ష క్షేమారోగ్యములు సువృష్టి యుండును.

ఆషాఢ శు॥ దశమీ స్వాతీ నక్షత్రయుత ఫలము :-

శ్లో ఆషాఢ శుక్ల పక్షేతు దశమీ యది సంయుతా ।
స్వాతీ యుక్తేన చంద్రేణ మహావర్షం భవేద్ధ్రువమ్ ॥

తా॥ ఆషాఢ శుక్ల దశమీ స్వాతీ నక్షత్రముతో కూడియుండుటచే అధిక వర్షములుండును.

ఆషాఢ కృష్ణ పక్షమున రోహిణీ యుక్త తిథిఫలము :-

శ్లో॥ ఆషాఢే కృష్ణ పక్షేతు రోహిణ్యేకాదశీ యుతా ।
సర్వధాన్యభివృద్ధిస్స్యాత్సు వృష్టిశ్చ మహీతలే ॥

ఆషాఢ కృష్ణ ఏకాదశి రోహిణీ యుక్తమయినందున సర్వసస్యములు సమృద్ధిగా యుండును. సువృష్టియు కలుగును.

పుష్య బ॥ అమావాస్య ప్రయుక్త స్థిరవాసర ఫలము:- పుష్య బ॥ అమావాస్య స్థిర వారమయినందున భార్యాభర్తలకు తండ్రి కొడుకులకు మిత్రులకు యెడబాటులు విరోధములు దుఃఖములు సంభవించును.

శనిచార ఫలము :- భయమధికము అధిక ధరలు అతివృష్టియు దశార్ణయవన దేశములయందుండు ప్రజలకు పీడలు సంభవించును. మరియు పురోహితులకు విప్రులకు వైద్యులకు రాజులకు కీడు కలుగును. ఉత్తరార్థమున వృష్టినాశము రాజభయము సస్యనాశము ప్రజలకు వైద్యులకు కవులకు ధనాధిపతులకు అతిభయము కలుగును.

గురుచారఫలము :- పువ్వుల తోటలు చెరువులు, పంటలు అనేక విధముల చేత జనులు సంతోషముగా నుందురు రాజులు యితర జనులు సుఖముగా నుందురు.

మకర సంక్రాంతి నిర్ణయము

ఈ సంవత్సరము పుష్య బ॥ సప్తమి శనివారము తేది 14-01-2023 రోజున రాత్రి గం॥లు 2-9 ని॥లకు ఘడియలు 48-18 విఘడియలు చిత్తా నక్షత్రము సుకర్మనామయోగము కౌలవకరణము నందు రవి మకర రాశి ప్రవేశ ఫలము.

పులి వాహనము

మకర సంక్రాంతి పురుష ప్రవేశము- మూడు శిరస్సులు రెండు ముఖములు నాల్గు నాలుకలు మూడు నేత్రములు పొడవైన చెవులు ఎర్రని దంతములు పొడవైన ముక్కు ఎనిమిది బాహువులు రెండు పాదములు వికృతమైన నల్లని శరీరచ్ఛాయ నూరు యోజనముల ఎత్తు పన్నెండు యోజనముల వెడల్పు బీకరాకారము కల్గి యుండిన సంక్రాంతి పురుషుని నామధేయము- రాక్షసనామము- చండాలులకు నాశము. శుద్ధోదక స్నానము- సువృష్టి. రక్తవస్త్రం- రోగదాయకము. చందన గంధ లేపనము. విప్రులకు నాశము, జాజిపుష్పము, సుశోభనము ముత్యము ఆభరణము- శుభదాయకము వెండిపాత్ర భోజనము- సుభిక్షాకరము- పాయసాన్నభోజనము, పశువులకు నాశము. కదళీఫల భక్షణము- కదళీఫల నాశనము బింధివాలము, క్షుద్బాధ వ్యాధి అగ్నిభయము. రక్తఛత్రము - మహాయుద్ధ దాయకము. పులివాహనము. అర్యమృగ నాశనము. క్రోధముఖము- జననాశకరము. కూర్చోనియుండుట- మధ్యార్ధము- దక్షిణ గమనము- దక్షిణ దిక్కునకు నాశనము- దక్షిణమున రాజవిద్వరము, పక్షఫలం- దేశము సుభిక్ష క్షేమారోగ్యములు జంతువులకు రోగభయము- తిథిఫలము- రోగనాశము- వారఫలం- వ్యాధిభయము. దుర్భిక్షము. చోరభయము కలుగును కాలఫలం- ఆహారములకు నష్టము లగ్నఫలం- జలప్రళయము- ముహూర్త ఫలం. రాజనాశము కలుగును.

కర్తరీ నిర్ణయం

ఈ సంవత్సరము వైశాఖ శు॥ చవితి బుధవారము తేది : 4-5-2022 మొదలు వైశాఖ బ॥ చతుర్దశి ఆదివారము తేది : 29-5-2022 వరకు వాస్తు కర్తరీ దోషము.

శుక్రమౌఢ్య నిర్ణయం

ఈ సంవత్సరము భాద్రపద బ॥ సప్తమి శనివారము తేది : 17-9-2022 మొదలు మార్గశిర శు॥ నవమి శుక్రవారము తేది : 2-12-2022 వరకు ప్రాగస్తమిత శుక్రమౌఢ్యము దోషము.

పుష్కర నిర్ణయం

ఈ సంవత్సరము చైత్ర శు॥ ద్వాదశి బుధవారము తేది 13-4-2022 రోజున ఉదయాది సార్ధ త్రికోటీ తీర్థరాజ సహిత ప్రణీతానదీ పుష్కరారంభము.

ప్రణీతా నదీ పుష్కర విశేషములు

జలానికి పుష్కరమని పేరు "పోషయతీతి పుష్కరం" పోషించేది అని అర్థము. బృహస్పతి ఒక్కొక్క రాశిలో ప్రవేశించినపుడు ఒక్కొక్క నదికి పుష్కరం వచ్చునని మనకు తెలుసు. పుష్కరుడు ఎవరు? ఈ సందేహం మనకి కలగుతుంది! పూర్వం తుందిలుడు అనే మహర్షి చాలాకాలం శ్రీమన్నారాయణుడిని ఆరాధించాడు. ఆయన దయవల్ల మూడున్నర కోట్ల పుణ్యతీర్థాలకు రాజై పుష్కరుడు అనే ప్రసిద్ధి సంపాదించాడు. అష్టమూర్తులలో ఒకడై జలమయ మూర్తిలో ప్రవేశించి ఈశ్వరుడయ్యాడు. ఇలా వుండగా బ్రహ్మగారు తన తపస్సుతో ఈశ్వరుణ్ణి సంతోషింప చేసి అన్ని కోర్కెలను తీర్చే పుష్కరుణ్ణి సృష్టి కార్యం కోసం తనకిమ్మని ప్రార్థించాడు. అలాగే అన్నాడు. జల రూపంలో వున్న పుష్కరుణ్ణి తన కమండలములో పెట్టుకొని బ్రహ్మసృష్టి కార్యాన్ని జరిపిస్తూ ఉండగా కొంతకాలానికి బృహస్పతి బ్రహ్మను మెప్పించి పుష్కరుడు తనకు కావాలని కోరుకున్నాడు. సరే అన్నాడు బ్రహ్మగారు. కాని పుష్కరుడు బ్రహ్మను వదలి వెళ్ళడాన్కి యిష్టపడలేదు. ఏలాగో ఒప్పందం కుదిరింది. బృహస్పతి కొత్తగా ఒక రాశిలో ప్రవేశించినపుడు మొదటి 12 రోజులు చివరి 12 రోజులు మిగతా రోజులలో మధ్యాహ్నం 4 ఘడియలు మాత్రం పుష్కరుడు బృహస్పతి ఆధీనంలో వుండాలి. ఈ సమయంలో దేవగణాలందరితో బ్రహ్మపుష్కరుణ్ణి అనుసరించాలని ఒప్పందం జర్గినది.

ప్రణీతానదీ పుష్కర స్నాన సంకల్పం

ఆచమ్య..... ప్రాణానాయమ్య..... శుభతిథౌ శ్రీమాన్ శ్రీమతః..... గోత్రోద్భవస్య..... ..... నామధేయస్య.....నామ్నాః అనేక జన్మసు ఇహ జన్మనిచ ఏతత్క్షణ పర్యంతం, బాల్య, యౌవన-కౌమార, వార్ధక్యేషు-రహసి, ప్రకాశేచ- ఆచరిత- మహాపాతకాది సమస్త దురిత క్షయార్థం-దశపూర్వేషాం-దశాపరేషాం అస్మత్ పితృ వంశానాం మాతృవంశానాం ఆతప- సంఘాత-కాలసూత్రాది-వివిధేషు నరకేషుస్థిత సర్వ బాధా నివారణ ద్వారా తేషాం అక్షయ పుణ్యలోక ప్రాప్యర్థంమమ జన్మ ప్రభృతి జ్ఞానాజ్ఞానాభ్యాం కర్మేంద్రియ జ్ఞానేంద్రియ వ్యాపారైః మనోవాక్కాయ కర్మభిః కామ క్రోధ లోభమోహ మద మాత్సర్యహింసా చౌర్య పరధారా వాంచ గమన అభక్ష్య భక్షణ అపేయపాన అగమ్య గమనాదిభిః కృతమహా పాపక్షయార్థం శ్రీ భగవదాజ్ఞయా భగవత్ కైంకర్యరూపం భగవత్ప్రీత్యర్థం మీనే దేవగురౌ సార్ధ త్రికోటి తీర్థరాజ ప్రయుక్త ప్రణీతానదీ స్నాన మహం కరిష్యే.

ప్రణీతానదీ పుష్కర విధులు

పుష్కర కాలంలో ప్రణీతానదిని అర్చించి నదీస్నానం చేసే సమయంలో దంపతులు ఇరువురు కోంగులు కల్పి ముడివేసికోని ఒకేసారి నీళ్ళలో మునిగి తేలి అలామూడు మునకలు స్నానమాచరించాలి. దీనిని సరిగంగ స్నానమంటారు. నదీస్నానం ఎప్పుడు ఎక్కడ చేసినా ముందు ఒక పిడికేడు మట్టిని ఒడ్డు నుండి తీసికోని కృత్య అనే శక్తిని స్మరించి నదిలో వేయాలి ఆపైన స్నానం చేయాలి అలాచేయకుండా స్నానమాచరించిన ఆపుణ్యం కృత్య అనే శక్తి తీసేసుకుంటుందని శాస్త్ర వచనం. అందువల్ల కృత్య అనేశక్తిని స్మరించి స్నానమాచరించి దానాలు యివ్వాలి పెద్దలకు తర్పణాలు. శ్రాద్ధాలు ఆచరించాలి. అలాగే 12రోజులలో యేయేదానాలు దానం చేస్తే మంచిదో శాస్త్రాలు అందించాయి.

రోజువారీ దానాలు : 1వరోజు బంగారం, వెండి, భూమి, ధాన్యం. 2వరోజు గోదానం, మణులు, ఉప్పు, వస్త్రములు. 3వరోజు గుర్రం, బెల్లం, పండ్లు, కూరలు. 4వరోజు నూనె, నెయ్యి, పాలు, తేనె, పానకం. 5వరోజు ఎద్దులు, దున్నలు, నాగలి, ధాన్యం. 6వరోజు ఘనసార (కర్పూరం), కస్తూరి, చందనం, ఔషదాలు. 7వరోజు శయ్య, (మంచం పరుపు) పీట, ఊయల. 8వరోజు శ్రీచందనం, కందమూలాలు, పూలు. 9వరోజు దాసీజనం, కంబలి. 10వరోజు ముత్యాలు, హారాలు, వెండిపువ్వులు. 11వరోజు పుస్తకం, తాంబూలం, యజ్ఞోపవీతం. 12వరోజు షోడశ మహాదానములు. 1. భూమి, 2. నువ్వులు. బంగారం, మణులు, విద్య, కన్య, దాసీజనం, శయ్య, గృహం, అగ్రహారం, రథం, ఏనుగు, అశ్వం, మేక, గెదేలను దానమివ్వవలెను. స్నానం చేసేటప్పుడు, దానమిచ్చునప్పుడు సంకల్పం చెప్పించుకొని దానం చేయడం వలన విశేష ఫలము కలుగును.

గ్రహణములు

గ్రస్తాస్తమయ పాక్షిక సూర్యగ్రహణము

స్వస్తి శ్రీ శుభకృత్ నామ సం॥ర ఆశ్వయుజ బ॥ అమావాస్య తేది 25-10-2022 మంగళవారము రోజున స్వాతీ నక్షత్ర మీనలగ్న మందు పాదగ్రాస కేతు గ్రస్త సూర్యోపరాగము ఉత్తర శరము దూమ్రవర్ణము వాయవ్య స్పర్శ ఆగ్నేయ మోక్షము సవ్య గ్రహణము

సూర్యోదయము గంటలు 6-12 ని॥లు

సూర్యాస్తమయము గంటలు 5-49 ని॥లు

వివరములు	ఘ - విఘ	గం॥లు ని॥లు
వాయవ్య స్పర్శకాలము	౨౬ - ౫౭	సా॥ 4-59
గ్రహణ మధ్యకాలము	౨౮ - ౫౨	సా॥ 5-45
ఆగ్నేయ మోక్షకాలము	౩౦ - ౪౨	రా॥ 6-28
ఆద్యంత పుణ్యకాలము	౩ - ౪౩	1-29

ఈ గ్రహణము సిద్ధాన్త రహస్య గ్రంథా దారముగా గణించబడినది. ఈ గ్రహణము 25% మాత్రమే హైద్రాబాదు ప్రాంతమునకు సాయంత్రము గం॥లు 4-59 ని॥లకు ప్రారంభమయి సాయంత్రం 5-49 ని॥ల వరకు కన్పించును. మోక్షకాలము కన్పించదు. ఈ గ్రహణము భారతదేశము యూరఫ్ నార్త్ ఆఫ్రికా, అట్లాంటికా, ఆసియాలో తూర్పు పడమర దేశాలలో కన్పించును.

ఈ గ్రహణము స్వాతీ నక్షత్రము తుల, మీన, మేష రాశుల వారు చూడకూడదు. ఉదయం గం॥9-0 ని॥ల నుండి దేవతాదర్శనము లుండవు. బాలలు వృద్ధులు బ్రహ్మచారులు గృహస్థులు ఉదయం 9లోపు నిత్య భోజనములు ఆచరింపవలయును. మరుసటి రోజు బింబ దర్శనానంతరము యధావిదిగా నిత్యభోజన ప్రత్యబ్దములు ఆచరించవలయును.

గ్రహణ మాసఫలమ్:- కాంభోజ చీన యవనాన్సహ శల్య వృద్ధి ర్బాహీక సింధు తటవాస జనాంశ్చ హన్యాత్ । ఆవతన్ పౌండ్ర భిష జశ్చ కిరాతదేశాన్ తృప్తా సురాశ్వయు జమాసే సువృష్టికచ్చ ॥

గ్రస్తోదయ సంపూర్ణ చంద్రగ్రహణము

స్వస్తి శ్రీ శుభకృత్ నామ సం॥ర కార్తీక శు॥ పూర్ణిమ మంగళవారము తేది 8-11-2022 రోజున రాహుగ్రస్త గ్రస్తోదయ సంపూర్ణ సోమోపరాగము పింగళ వర్ణము ఉత్తర శరము దక్షిణగోళము అపసవ్య గ్రహణము ఆగ్నేయ స్పర్శ నైఋతి మోక్షము

సూర్యోదయము గంటలు 6-18 ని॥లు

సూర్యాస్తమయము గంటలు 5-42 ని॥లు

కాలవివరములు	ఘ - విఘ	గం॥ ని॥లు
స్పర్శకాలము	౨౦ - ౪౭	ప॥ 2-37
నిమీలన కాలము	౨౩ - ౪౦	ప॥ 3-46
మధ్యకాలము	౨౫ - ౨౭	సా॥ 4-29
ఉన్మీలన కాలము	౨౭ - ౧౩	సా॥ 5-11
మోక్షకాలము	౩౦ - ౦౩	రా॥ 6-19
ఆద్యంత పుణ్యకాలము	౯ - ౧౬	3-42



ఈ గ్రహణము భరణీ నక్షత్రము మేష, కుంభ, మీన రాశుల వారు చూడకూడదు. ఈ గ్రహణము హైద్రాబాదు ప్రాంతమునకు సూర్యాస్తమయం తదుపరి 37 నిమిషములు మాత్రము కన్పించును. ఈ గ్రహణము భారతదేశము ఢిల్లీ హైదరాబాదు ఆసియా ఖండము ఆస్ట్రేలియా ఉత్తర అమెరికా ఉత్తర దక్షిణ యూరప్ దేశాలు దక్షిణ అమెరికా ప్రాంతాలలో కన్పించును. ఆలయములు ఉదయం ఆరాధనలు పూర్తి చేసుకుని మూసివేయవలయును. రాత్రి శుద్ధబింబానంతరము యధావిధిగా ఆరాధనలు సంప్రోక్షణములు జరుపుకోనవలయును. **"గ్రస్తోదయ విధోః పూర్వం నాహర్భోజన మాచరేత్, ముక్తిం దృష్ట్వాతు భోక్తవ్యమితి శాస్త్ర వినిర్ణయః"** అని యున్నందున పగలు భోజనం చేయరాదు. రాత్రి శుద్ధ బింబానంతరము ప్రత్యాబ్ధికములు మాసికములు జరుపుకొనవలయును. మరుసటి రోజు పార్వణ విధానముగా శ్రాద్ధమాచరించ వలయును.

గ్రహణమాస ఫలం:- కార్తిక్యాం నిషధోవదేశ నృపతీ న్కాశ్మీర దేశాధిపం । హన్యధాశు కళింగ దేశ నృపతిం సామాత్య భృత్యంతము ః ॥

గ్రహణము యే యే రాశులయందు సంభవించునో వారు బంగారు రాహు, కేతు వెండి, చంద్ర బింబములను పూజించి నెయ్యితో నిండిన కంచు గిన్నెను వస్త్రములను నువ్వులతో తగిన దక్షిణలు కల్పి దానమీయ వలయును మరియు రావి చెట్టును (అశ్వత్థ వృక్షము) తాకకుండా 21 ప్రదక్షిణములు చేయవలయును. గ్రహణ సమయమునందు దానము గ్రహించువారు దొరకకున్న గ్రహణానంతరము సంకల్పించుకున్న దానికి ద్విగుణీకృతం దానమీయవలయును.

గ్రహణములందు నూతన మంత్రానుష్టానము విశేష ఫలము ఇష్టదేవతా మంత్రములు గాయత్రీ మంత్రమును జపించవలయును. పరిశుద్ధమగును. చేయకున్న మంత్రము మాలిన్యమగును. వేదమంత్రమునకు మాలిన్యముండదు. జాతాశౌచ మృతాశౌచములు కల్గియున్నను గ్రహణ స్నానాదికములు చేయవలయును. గ్రహణ సమయమునందు సర్వ జలములు గంగా జలములు సర్వద్విజులు వ్యాసభగవానులు సర్వ దానములు భూదాన సమానమగును. గ్రహణ సమయమున శయనించిన రోగము, మలమూత్ర విసర్జనము మైధునం చేసిన నరకము కలుగును. గ్రహణాత్పూర్వపక్వమును భుజింపరాదు. నీరు వాడకూడదు. నిల్వ వుంచిన వాటిపై దర్భలను పరువవలయును శుద్ధ బింబ దర్శనానంతరము స్నానము చేసి పక్వము చేసికొనవచ్చును. బాలలు, వృద్ధులు, అశక్తులు, పుత్రవంతుడగు గృహస్థుడు గ్రహణ ఘడియలు విడిచి భుజించవచ్చును. మమ జన్మరాశి జన్మనక్షత్ర స్థిత ఆముక గ్రహణ సూచిత సర్వారిష్ట శాంతి పూర్వక ఏకాదశ స్థాన స్థిత గ్రహసూచిత శుభాఫలా వ్యాప్త్యర్థం స్వర్ణ చంద్రబింబ నాగ బింబదానం కరిష్యే ॥ శ్లో॥ తమోమయ మహాభీమ సోమసూర్య విమర్ధనా । హేమతార ప్రదానేన మమ శాంతి ప్రదోభవ ॥ విధుంతుద నమస్తుభ్యం సింహికానందనాచ్యుత । దానేనానేన నాగస్య రక్షమాం వేదజాద్ధవేత్ ॥ అను మంత్రముచే ఇదం సౌవర్ణం కేతు రాహు బింబం నాగ సౌవర్ణ చంద్రబింబ ఘృత పూర్ణ కాంస్య పాత్ర సహితం యధాశక్తి తిలవస్త్ర దక్షిణా సహితం గ్రహణ సూచితారిష్ట వినాశార్థం మమ శుభఫలావాప్యర్థం తుభ్యమహం సంప్రదదేనమమ అని దానమీయవలయును.

పండుగల నిర్ణయము

శంకర జయంతి నిర్ణయము :

ఈ సంవత్సరము వైశాఖ శు॥ చవితి తదుపరి పంచమి గురువారము తేది 5-5-2022 చవితి ఘడియలు ౨-౩౮ విఘడియలు ఉదయం గం॥లు 6-51 ని॥ల వరకు వైశాఖ శు॥ పంచమీ యుక్త షష్ఠీలు శుక్రవారము తేది 6-5-2022 పంచమి ఘడియలు ౭-౫౬ విఘడియలు ఉదయం గం॥లు 8-58 ని॥ల వరకు పంచమీ సంగమకాల వ్యాప్తి లేనందున పూర్వ దినమందు పంచమ వ్యాప్తి అధికముగా యున్నందున శ్లో॥ దివసే మాధవర్తా చన్వోచ్ఛస్థే గ్రహే పంచకే । మధ్యాహ్నా చాభిజిల్లగ్నే ముహూర్తే చాంద్రయాయికే॥ (శంకరావతార కథనం 4 అధ్యాయము 5వ శ్లోకం) అను ప్రమాణ వచనము చేత శివగురువు భార్యయగు ఆర్యాంబ గర్భము నందు శంకరాచార్యుల వారు జన్మించినట్లు ప్రమాణము. కావున పై శ్లోకాధారముగా తేది 5-5-2022 గురువారము రోజుననే అభిజిల్లగ్నమునందు శంకరాచార్య జయంతి ఆచరించ వలయునను.

నృసింహ జయంతి నిర్ణయము :

ఈ సంవత్సరము వైశాఖ శు॥ త్రయోదశి శనివారము తేది. 14.05.2022 రోజున త్రయోదశి ఘడియలు ౧౮-౪౫ విఘడియలు పగలు గంటలు 1-15 నిమిషములు, చిత్తా నక్షత్రము ఘడియలు ౨౫-౧౦ విఘడియలు పగలు గంటలు 3-49 నిమిషములు వైశాఖ శు॥ చతుర్దశి ఆదివారము తేది. 15.05.2022 రోజున చతుర్దశి ఘడియలు ౧౫-౦౧ విఘడియలు ఉదయం గంటలు 11-44 నిమిషములు స్వాతీ నక్షత్రము ఘడియలు ౨౩-౧౪ విఘడియలు పగలు గంటలు 3-02 నిమిషములు వున్నందున

శ్లో॥ యఃకరోతి నరోమోహాత్కామ విద్ధాం చతుర్దశీం ।
ధనాపత్యైర్వియుజ్యేత తస్మాత్తాం పరివర్జయేత్ ॥

శ్లో॥ అనంగేన సమాయుక్తాం నకుర్యాచతుర్దశీం ।
పరయుక్తాంతు తాం కుర్యాన్నారసింహం చతుర్దశీం ।
యదాచతుర్దశీ భూయాత్కామ విద్ధాది దూషితం ॥
తిథేపూర్వగతాం తారా తారామేవ పరిత్యజేత్ ।
తిథే పరాగతాం తారా తారామేవ పరిగ్రహేత్ ॥

పై ప్రమాణ వచనముచే తేది. 14.05.2022 శనివారము రోజున స్మార్త సాంప్రదాయస్తూలందరూ ఆచరించవలయును. తేది. 15.05.2022 ఆదివారము రోజున శ్రీ వైష్ణవ సాంప్రదాయస్తూలందరూ నృసింహజయంతి ఆచరించవలయును.

ఉపాకర్మ నిర్ణయము :

ఈ సంవత్సరము శ్రావణ శు॥ చతుర్దశి తేది. 11.08.2022 గురువారము చతుర్దశి ఘడియలు ౯-౩౬ విఘడియలు ఉదయం గంటలు 9-48 నిమిషములు శ్రావణ శు॥ పూర్ణిమ శుక్రవారము తేది. 12.08.2022 శుక్రవారము పూర్ణిమ ఘడియలు ౩-౪౫ విఘడియలు ఉదయం గంటలు 7-28 నిమిషములు సంభవించినందున

శ్లో॥ చతుర్ధశీ సహితస్య పర్వణో నిషేధాదౌదయికే ।
ప్రతిపత్సహితే పర్వణి శ్రావణముపాకర్మకుర్యురిత్యర్థః

శ్లో॥ శ్రావణీ పౌర్ణమాసీతు సంగమస్పృగ్యదాభవేత్ ।
తదైవౌదయికంగ్రాహ్యం నాన్యదౌదయికం భవేదితి ॥

తద్యథా॥ పూర్వేద్యుశ్చతుర్దశీ ద్వాదశ ఘటికాః పరేద్యుః క్షయవశాత్పౌర్ణమాసీత్రి ముహూర్తాత్మకం ప్రాతః కాల మతీత్య సంగమకాలం స్పృశతి తదా పూర్వేద్యుర్ద్వాదశ ఘటికా పరిమిత చతుర్దశీ విద్ధాయాః పౌర్ణమాస్యా అగ్రాహ్యాత్వాత్పర్యేద్యుస్సంగమ కాల స్పర్శిన్యేవ పౌర్ణమాసీ గ్రాహ్యేత్యేతద్విషయం ॥ యధాతు పూర్వేద్యుశ్చతుర్దశీ ద్వాదశి నాడికా పరేద్యుః క్షయవశాత్పౌర్ణమాసీ సంగమకాల స్పర్శనీ భవతి। తిథిక్షయస్య షడ్ఘటికా రూపత్వాత్ । తదాపి ద్వాదశ నాడికా పరిమిత చతుర్దశీ విద్ధాం పూర్వాం పరిత్యజ్య ప్రాతః కాలమాత్ర వ్యాపిన్యపి పరైవ గ్రాహ్యపర్వణ్యౌదయికే కుర్యుః శ్రావణేతైత్తిరీయకాః ॥ అను ప్రమాణ వచనానుసారము వల్ల తేది. 12.08.2022 శుక్రవారము రోజున శ్రావణి ఉపాకర్మ ఆచరణీయము.

శ్రీ కృష్ణాష్టమీ నిర్ణయము :

ఈ సంవత్సరము శ్రావణ బ॥ సప్తమి గురువారము తేది. 18.08.2022 రోజున సప్తమి ఘడియలు ౪౪-౫౫ విఘడియలు రాత్రి గంటలు 11-58 నిమిషములు.

శ్రావణ బ॥ అష్టమి శుక్రవారము తేది. 19.08.2022 రోజున అష్టమి ఘడియలు ౪౬-౫౧ విఘడియలు రాత్రి గంటలు 12-44 నిమిషములు.

శ్రావణ బ॥ నవమీ శనివారము తేది 20-8-2022 రోజున నవమి ఘడియలు ౪౯-౫౨ విఘడియలు రాత్రి గంటలు 1-57 నిమిషములు రోహిణి నక్షత్రము పూర్తి యుండుట చేత అష్టమీ తిథి నిశీధ వ్యాప్తి యుండ వలయును. సప్తమి గురువారము అహఃప్రమాణం ౩౧-౨౪ రాత్రి ప్రమాణం ౨౮-౩౬ నిశీధ సమయ ప్రమాణం ౧౪-౧౮ నిశీధకాలము ౪౬-౪౨ అష్టమి శుక్రవారము అహః ప్రమాణం ౩౧-౨౨ రాత్రి ప్రమాణం ౨౮-౩౮ నిశీధ సమయ ప్రమాణం ౧౪-౧౯ నిశీధ కాలము ౪౫-౪౧ యున్నందున

దినద్వయేర్ధరాత్రేతు వర్తతే యది చాష్టమీ ।
పరవిద్ధైవ కర్తవ్యా పూర్వవిద్ధాం పరిత్యజేదితి ॥

అష్టమీ మధ్య రాత్రేతు యదినస్యాద్ధినద్వయే ।
పూర్వవిద్ధాన కర్తవ్యా పరవిద్ధైవ శస్యత ఇతి ॥

పై ప్రమాణ వచనాను సారము 2 రోజులు అష్టమి రాత్రి వ్యాప్తి యున్నను ముందు రోజు వదిలి 2వ రోజయిన తేది 19-8-2022 శుక్రవారము రోజున స్మార్త సాంప్రదాయస్థులు శ్రీ కృష్ణ జయంతి ఆచరించుకొనవలయును.

కృత్తికా విద్ధ యగు అష్టమి విడిచి శుద్ధమగు రోహిణి నవమితో గూడిన తేది 20-8-2022 శనివారము రోజున శ్రీ వైష్ణవ సాంప్రదాయస్తూలందరూ శ్రీ జయన్తి శ్రీ కణ్ణన్ తిరునక్షత్రోత్సవము ఆచరించుకోనవలయును.

విజయ దశమీ నిర్ణయము :

ఈ సంవత్సరము ఆశ్వయుజ శు॥ నవమి మంగళవారము తేది 4-10-2022 నవమి ఘడియలు ౧౮-౨౬ విఘడియలు పగలు గంటలు 1-29 నిమిషములు ఉత్తరాషాఢ నక్షత్రము ఘడియలు ౪౨-౯ విఘడియలు రాత్రి గంటలు 10-59 నిమిషములు. ఆశ్వయుజ శు॥ దశమి బుధవారము తేది 5-10-2022 దశమి ఘడియలు ౧౨-౨౪ విఘడియలు శ్రవణా నక్షత్రము ఘడియలు ౩౮-౬ విఘడియలు రాత్రి గంటలు 9-21 నిమిషములు సంభవించినందున శ్లో॥ఉదయే దశమీ కించిత్ సంపూర్ణైకాదశీ యదీ। శ్రవణార్క్షం యధాకాలే సాతిధి ర్విజయా తధా ॥ పూర్వ దినమైన మంగళవారము రోజున దశమీ అపరాహ్ణ వ్యాప్తి కల్గియున్నను శ్రవణ యోగం లేదు. పై ప్రమాణము ననుసరించి బుధవారము దశమీతో కూడిన శ్రవణా నక్షత్ర యున్నందున ఆశ్వయుజ శు॥ దశమి గురువారము తేది 5-10-2022 రోజున విజయదశమీ (దసరా పండు) ఆచరించవలయును.

శరీరముపైన బల్లిపడిన కలుగు శుభాశుభములు

శిరస్సు - కలహము, బ్రహ్మరంధ్రము - మృత్యుభయం, నడినెత్తి - రోగము, ముంగురులు - హాని, జుట్టు - కష్టము, జుట్టు చివర - మృత్యుభయం, జడ - పతికి మృత్యువు, ముఖము - బంధుదర్శనం, చక్కిళ్ళయందు - భయం, కనుబొమ్మల - కలహం, కుడి కన్ను - పరాజయం, ఎడమకన్ను - అవమానం, కుడి చెవి - దుర్వార్త వినుట, ఎడమ చెవి - వర్తక లాభం, ముక్కు చివర - అనారోగ్యం, మీసము - అధికార లాభం, పై పెదవి- ధన వ్యయం, క్రింద పెదవి - ధనలాభం, గడ్డము - కారగృహ ప్రాప్తి, కంఠమున - శత్రుహాని, మెడ - మరణభయం, రొమ్మున - జయం, కుడి భుజం - ఆరోగ్యం, ఎడమ భుజం - స్త్రీ భోగం, కడుపు - సంతాన ప్రాప్తి, గుండె - అధైర్యం, బొడ్డు - భయం, బొడ్డు క్రింద - అనారోగ్యం, మోచేయి - సహాయ నాశనం, అరచేయి - ద్రవ్యలాభం, గోళ్ళు - జంతు భయం, మణిబంధం - గర్వ భంగం, చంక - పిశాచ భయం, వెన్ను - శత్రుభయం, పిరుదులు - శయ్యాలాభం, కుడి పిరుదు - ధనవృద్ధి, ఎడమ పిరుదు - స్త్రీ వియోగం, తొడ వెనుక - విష జంతు భయం, మొకాళ్ళు - వాహన లాభం, పిక్కలు - సుఖం, లింగము - దరిద్రం, లింగాగ్రము - దాంపత్యభంగం, వృషణములు - చోరభయం, పాదములు - ప్రయాణము, పాదసంధి - రోగము, వ్రేళ్ళు - రోగము, చీలమండల మీద - అపకారము, కుచముల యందు - సుఖము, అరికాళ్ళు - ఉన్నత పదవి, స్త్రీకి తొడమీద - వ్యభిచారము, పొత్తి కడుపు - గర్భస్రావము.

బల్లి శరీరముపై ఎచ్చట పడినను వెంటనే శిరస్నానము చేసి నూనె, ఆముదము, నెయ్యి కలిపి దీపము ఉప్పు నైవేద్యం పెట్టి ఇష్టదైవమును ప్రార్థింపవలెను. బల్లి తలమీది నుండి క్రిందకు దిగిన హాని, క్రింది నుండి పైకి ప్రాకినను, ప్రాకిన వెంటనే దిగిననూ మంచిది.

కందాయములు

అశ్వి	భర	కృత్తి	రోహి	మృగ	ఆర్ద్ర	పున	పుష్య	అశ్లే
5	0	3	6	1	4	7	2	5
0	1	2	0	1	2	0	1	2
4	2	0	3	1	4	2	0	3
మఖ	పుబ్బ	ఉత్త	హస్త	చిత్త	స్వాతి	విశా	అనూ	జ్యేష్ఠ
0	3	6	1	4	7	2	5	0
0	1	2	0	1	2	0	1	2
1	4	2	0	3	1	4	2	0
మూల	పూ.షా.	ఉ.షా.	శ్ర.వ.	ధని	శత	పూ.భా.	ఉ.భా.	రేవ
3	6	1	4	7	2	5	0	3
0	1	2	0	1	2	0	1	2
3	1	4	2	0	3	1	4	2

ఆది శూన్యే మహావ్యాధి మధ్య శూన్యే ఋణాధికం । అంత్య శూన్యే ఫలం స్వల్పం త్రిశూన్యే నిష్ఫలం భవేత్॥ ॥

ఆదాయ - వ్యయములు

రాశి	ఆదా	వ్యయం	రాశి	ఆదా	వ్యయం
మేషము	14	14	తుల	8	8
వృషభము	8	8	వృశ్చికము	14	14
మిధునము	11	5	ధనుస్సు	2	8
కర్కాటకము	5	5	మకరము	5	2
సింహము	8	14	కుంభము	5	2
కన్య	11	5	మీనము	2	8

సకలాదాయము 93 వ్యయం 93

రాజ పూజ్య - రాజావమానములు

రాశి	రాజపూ	రాజావ	రాశి	రాజపూ	రాజావ
మేషము	3	6	తుల	7	1
వృషభము	6	6	వృశ్చికము	3	1
మిధునము	2	2	ధనుస్సు	6	1
కర్కాటకము	5	2	మకరము	2	4
సింహము	1	5	కుంభము	5	4
కన్య	4	5	మీనము	1	7

ప్రథమ రజస్వల విషయములు

శుక్ల, కృష్ణపక్షములలో 1, 4, 6, 9, 12, 14, 15, 30 ఆది, మంగ, శనివారములు భర, కృత్తి, ఆర్ద్రా, పున, ఆశ్లే, మఖ, పుబ్బ, జ్యేష్ట, పూషా, పూ.భాలయందును. వర్జ్య దుర్ముహూర్తముల యందును, ప్రథమ రజస్వల అయిన శాస్త్రయుక్తముగా శాంతి చేసిన శుభములు కలుగును. కృత్తి 4, మఖ, ఆర్ద్రా 5, జ్యేష్ట, పున, ఆశ్లే, పుబ్బ, పూషా 1, 2 భరణి 2, మాసములు పతి సంయోగము పనికి రాదు. ప్రాతఃకాలమున సౌభాగ్యవతి పూర్వాహ్నం తీర్థయాత్రలు చేయునది మధ్యాహ్నం ధనవతియు, సాయంకాలం జారిణయు, సంధ్యలయందు దుశ్చేష్టురాలు, పూర్వరాత్రియందు దీర్ఘాయువు గలది, అర్ధరాత్రి యందు విధవయు, ఉషః కాలంయందు సౌభాగ్యహీనురాలగును. భర్త జన్మనక్షత్రమందైనను విధవయగును. కావున శాంతి చేయుటచే దోషపరిహారమగును.

ప్రతి దినము హోరలను తెలియజేయు చక్రము

ప్రతి హోర 1 గంట — పగటి హోరలు

6-77-88-99-1010-1111-1212-11-22-33-44-55-6

ఆది	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని
సోమ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి
మంగ	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర
బుధ	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ
గురు	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ
శుక్ర	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు
శని	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర

రాత్రి హోరలు

ఆది	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ
సోమ	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు
మంగ	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర
బుధ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని
గురు	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి
శుక్ర	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర
శని	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ

ఆహోరాత్రం (రాత్రి-పగలు)ను మొదటి చివరి అక్షరం తీసి అహో నుండి హోను రాత్రి నుండి రాను కలిసిన హోరయగును. దీనినే ప్రస్తుత గణితము (హవర్) గంట అనుచున్నారు. రోజుకు 24 హోరలు (24 గంటలు)

కార్తె వాహనాదులు తెలియచేయు చక్రము.

తేదీలు	మాసం	వారం	కార్తి	గం॥ని॥లు	నక్షత్రం	రాశి	వాహనం
14-04-2022	చైత్ర శు॥ ౧౩	గురు	అశ్విని	ఉ10-41	పుం-స్త్రీ	పాదజలం	కప్ప
27-04-2022	చైత్ర బ॥ ౧౨	బుధ	భరణి	రా 2-57	పుం-పుం	అర్ధజలం	బఱ్ఱె
11-05-2022	వైశాఖ శు॥ ౧౦	బుధ	కృత్తిక	రా 9-55	పుం-స్త్రీ	నిర్జలం	గుఱ్ఱం
25-05-2022	వైశాఖ బ॥ ౧౦	బుధ	రోహిణి	రా 7-22	పుం-పుం	పాదజలం	నెమలి
08-06-2022	జ్యేష్ఠ శు॥ ౯	బుధ	మృగశిర	రా 6-50	నపుం-స్త్రీ	పాదజలం	గాడిద
22-06-2022	జ్యేష్ఠ బ॥ ౯	బుధ	ఆర్ద్ర	రా 7-51	స్త్రీ-స్త్రీ	నిర్జలం	మేక
06-07-2022	ఆషాఢ శు॥ ౭	బుధ	పునర్వసు	రా 9-34	పుం-పుం	పూర్ణజలం	బఱ్ఱె
20-07-2022	ఆషాఢ బ॥ ౭	బుధ	పుష్యమి	రా 11-4	పుం-పుం	పూర్ణజలం	కప్ప
03-08-2022	శ్రావణ శు॥ ౬	బుధ	ఆశ్లేష	రా 11-28	స్త్రీ-స్త్రీ	నిర్జలం	ఎలుక
17-08-2022	శ్రావణ బ॥ ౬	బుధ	మఖ	రా 10-8	స్త్రీ-పుం	పూర్ణజలం	గుఱ్ఱం
31-08-2022	భాద్రపద శు॥ ౪	బుధ	పుబ్బ	రా 6-34	స్త్రీ-స్త్రీ	అర్ధజలం	మేక
14-09-2022	భాద్రపద బ॥ ౪	బుధ	ఉత్తర	ప 12-12	స్త్రీ-పుం	పాదజలం	ఏనుగు
27-09-2022	ఆశ్వయుజ శు॥ ౨	మంగళ	హస్త	రా.తె 3-31	పుం-స్త్రీ	నిర్జలం	నక్క
11-10-2022	ఆశ్వయుజ బ॥ ౨	మంగళ	చిత్త	ప 3-49	స్త్రీ-పుం	అర్ధజలం	ఎలుక
24-10-2022	ఆశ్వయుజ బ॥ ౧౪	సోమ	స్వాతి	రా 1-24	స్త్రీ-స్త్రీ	పూర్ణజలం	ఏనుగు
07-11-2022	కార్తీక శు॥ ౧౪	సోమ	విశాఖ	ఉ 8-30	స్త్రీ-పుం	పాదజలం	మేక
20-11-2022	కార్తీక బ॥ ౧౧	ఆది	అనూరాధ	ప 1-24	పుం-పుం	అర్ధజలం	ఎలుక
03-12-2022	మార్గశిర శు॥ ౧౦	శని	జ్యేష్ఠ	సా 4-31	పుం-స్త్రీ	నిర్జలం	ఏనుగు
16-12-2022	మార్గశిర బ॥ ౮	శుక్ర	మూల	రా 6-17	నపుం-స్త్రీ	పాదజలం	కప్ప
29-12-2022	పుష్య శు॥ ౭	గురు	పూషా	రా 7-14	స్త్రీ-పుం	పూర్ణజలం	బఱ్ఱె
11-01-2023	పుష్య బ॥ ౪	బుధ	ఉ.షా	రా 7-55	స్త్రీ-స్త్రీ	పూర్ణజలం	ఏనుగు
24-01-2023	మాఘ శు॥ ౩	మంగళ	శ్రవణం	రా 9-5	పుం-నపుం	నిర్జలం	కప్ప
06-02-2023	మాఘ బ॥ ౧	సోమ	ధనిష్ఠ	రా 11-20	స్త్రీ-స్త్రీ	పాదజలం	ఎలుక
19-02-2023	మాఘ బ॥ ౧౪	ఆది	శతభిషం	రా.తె 3-4	నపుం-స్త్రీ	నిర్జలం	ఏనుగు
05-03-2023	ఫాల్గుణ శు॥ ౧౩	ఆది	పూర్వాభాద్ర	ఉ 8-36	పుం-స్త్రీ	పూర్ణజలం	కప్ప
18-03-2022	ఫాల్గుణ బ॥ ౧౧	ఆది	ఉత్తరాభాద్ర	సా 4-48	పుం-పుం	నిర్జలం	ఎలుక

వర్ష సూచనలు

వివరణ :- ఈ క్రింద వ్రాయబడుచున్న వర్ష సూచనలు గ్రహగతుల ఆధారముగా వ్రాయబడినవి యివికాక తుఫానులు, ఉప్పెనలు, వాయుగుండాలు కలిగి విశేష వర్షములు కురువవచ్చును. సకాలమందు వృష్టియు అని గ్రహించగలరు.

అశ్విని కార్తి :- తేది 14-4-2022 మొదలు 27-4-2022 వరకు పాదజలం కప్ప వాహనం ఈ కార్తి ప్రారంభం నుండి వాతావరణంలో మార్పులు కలుగును వేడి యధికము ఊష్ణతాపము పెరుగును. 17,18,23,24,25,27 తేదీలలో ఉరుములు మెరుపులతో భారీ వర్షములు గాలి దుమారం అధికము పంటలకు నష్టములు చెట్లు పడిపోవుట ఈదురు గాలులుండును.

భరణి కార్తి :- తేది 27-4-2022 మొదలు 11-5-2022 వరకు అర్ధజలం బఱ్ఱె వాహనం. ఎండలు హెచ్చుగా నుండును 28,29,3,4,7,8,9 తేదీలలో ఉరుములు మెరుపులు పిడుగులతో చేరి అచ్చటచ్చట వడగండ్ల వర్షములు కురియును. గాలిదుమారములు వేడి యధికము దేశ బేధమున ఖండవృష్టి కలుగును.

కృత్తిక కార్తి :- తేది 11-5-2022 మొదలు 25-5-2022 వరకు నిర్జలం గుఱ్ఱం వాహనం. ఎండలు యధికము వడగాల్పులు ఎక్కువగా నుండును. 14,15,16,20,21,22,23,24,25 తేదీలలో ఋతుపవనములు లక్ష్య ద్వీపములకు తాకును. ఉరుములు మెరుపులతో కూడిన అధిక వర్షములు ప్రజలకు వ్యాధులు కలుగును. కొన్ని ప్రాంతాలలో భారీ వర్షములు పడును.

రోహిణి కార్తిః- తేది 25-5-2022 మొదలు తేది 8-6-2022 వరకు పాదజలం నెమలి వాహనం. ఎండలు తగ్గుముఖం పట్టును వాతావరణం మారును. ఋతుపవనములు కేరళను తాకును. 26,30,31,3,4,5,6 తేదీలలో తొలకరి వర్షములు కురిసి సస్యానుకూలముగా నుండును. మంచి వర్షములు కురియును అక్కడక్కడ భారీ వర్షములు పడును.

మృగశిర కార్తిః- తేది 8-6-2022 మొదలు 22-6-2022 వరకు పాదజలం గాడిద వాహనం 10,11,12,14,17,18,19,20,21,22 తేదీలలో సస్యానుకూల వర్షములుండును. ఆకాశం మేఘావృతమగును. దేశమంతట వర్షములు కురియును. భూమి జలముచే నిండి ఉండును. కొన్నిచోట్ల విత్తనములు మొలకెత్తును.

ఆర్ద్ర కార్తి :- తేది 22-6-2022 మొదలు 6-7-2022 వరకు నిర్జలం మేక వాహనం దేశ భేదముచే మంచి వర్షములు కురియును. విత్తనములు మొలకెత్తును. 27,28,29,30,1,2,5,6 తేదీలలో తుఫాన్ సూచనలు తీర ప్రాంతములు జలమయమగును. సకాల వర్షములు కురియును.

పునర్వసు కార్తి :- తేది 6-7-2022 మొదలు 20-7-2022 వరకు పూర్ణజలం బఱ్ఱె వాహనం 6,7,8,9,10,14,15,16,18,19,20 తేదీలలో ప్రారంభము నుండి భారీవర్షములు దేశ బేధము చేత కురియును. తుఫాన్ తీవ్రత తీర ప్రాంతములు జలమయమగును. పశువులకు హాని ఈదురు గాలులు ఋతుపవనములు బలపడును.

పుష్యమి కార్తి :- తేది 20-7-2022 మొదలు 3-8-2022 వరకు పూర్ణజలం కప్ప వాహనం. 24,25,27,28,29,30,2,3 తేదీలలో భారీ వర్షములు కురియును. ఉత్తర భారతములో వరదలు వచ్చును చెరువులకు అధికముగా నీరు చేరును దేశబేధమున వాయువుతో కూడిన వర్షములుండును.

ఆశ్లేష కార్తి :- తేది 3-8-2022 మొదలు 17-8-2022 వరకు నిర్జలం ఎలుక వాహనము 4,5,6,10,11,,12,14,15,16 తేదీలలో దేశమంతట భారీ వర్షములు కురియును. ఆంధ్రా తెలంగాణ ప్రాంతములలో విశేష వానలు కృష్ణా, గోదావరి నదీ తీరప్రాంతము కోస్తా ఆంధ్ర ప్రాంతము నీటమునుగును తుఫాన్‌లు అల్పద్రోణి ప్రభావములుండును. చెరువులు కుంటలకు నదులకు నీరు సమృద్ధిగా వచ్చును రుతుపవనములు బలపడును - ఒక్కొక్కచోట కుంభవృష్టి కలుగును.

మఖ కార్తి :- తేది 17-8-2022 మొదలు 31-8-2022 వరకు పూర్ణజలం గుఱ్ఱం వాహనం. 20,21,22,24,25,26,29,30,31 తేదీలలో వాయువుతో కూడిన వర్షములు "మఖేగర్జి" అన్ని ప్రాంతముల యందు అల్పద్రోణి ప్రభావం చేత భారీ వర్షములుండును భాగ్యనగరం నందు వరదలు వచ్చును ఉరుములు పిడుగులతో కూడిన వర్షములు కురిసి నదులు వాగులు పొంగి ప్రవహించును.

పుబ్బ కార్తి :- తేది 31-8-2022 మొదలు 14-9-2022 వరకు అర్ధజలం మేక వాహనం. 31,1,2,6,7,8,9,10,11,12,13 తేదీలలో దేశమందంతట భారీ వర్షములు కురియును తెలంగాణ ఆంధ్ర ప్రాంతములలో విశేష వర్షములు తుఫానులు వచ్చును వరద లధికము రవాణా స్తంభించును కోస్తా ఆంధ్ర ప్రాంతము నీట మునుగును.

ఉత్తర కార్తి :- తేది 14-9-2022 మొదలు 27-9-2022 వరకు పాదజలం ఏనుగు వాహనం. 16,17,18,20,21,22,25,26 తేదీలలో కొన్ని ప్రాంతముల యందు వర్షములు సామాన్యము కొన్ని ప్రాంతముల యందు భారీ వర్షములు ప్రాజెక్టుల యందు నీరు సమృద్ధిగా వచ్చిచేరును. వరదలు భూకంపాదులుండును. భాగ్యనగరం అల్లకల్లోలమగును తుఫాన్లు చలితో కూడిన వృష్టి కలుగును.

హస్త కార్తి :- తేది 27-9-2022 మొదలు 11-10-2022 వరకు నిర్జలం నక్క వాహనం. 28,29,4,5,6,7,8,9,10 తేదీలలో వాతావరణం మిశ్రమముగా యుండును. తుఫానులు వచ్చును. వరదలధికము అల్పపీడన ప్రభావముండును బంగాళాఖాత మందు వాయుగుండము లేర్పడును.

చిత్తకార్తి :- తేది 11-10-2022 మొదలు 24-10-2022 వరకు అర్ధజలం ఎలుక వాహనం 14,15,16,17,18,19,20 తేదీలలో వర్షములుండును ఆకాశం మేఘావృతమై యుండును.

బంగాళాఖాతములో అల్పపీడనము లేర్పడి తుఫాన్లు వచ్చును బెంగాల్ ఒరిస్సా ప్రాంతములలో భారీ వర్షములు కురిసి వరదలు వచ్చు అవకాశము కలదు.

స్వాతి కార్తి :- తేది. 24-10-2022 మొదలు 7-11-2022 వరకు పూర్ణజలం ఏనుగు వాహనం 26,27,31,1,2,4,5,6 తేదీలలో వర్షములు కురియును బంగాళాఖాతములో అల్పపీడనం ఏర్పడి తెలంగాణ ఆంధ్ర, ఒరిస్సా, కోస్తా ప్రదేశాలలో భారీ వర్షములు ఈదురు గాలులు సంభవించును. పంటలకు చీడ కలుగును.

విశాఖ కార్తి :- తేది 7-11-2022 మొదలు 20-11-2022 వరకు పాదజలం మేక వాహనం. 10,11,14,15,16 తేదీలలో అల్పపీడన ప్రభావము చేత కొద్దిపాటి వర్షములుండును. వర్షములు తగ్గుముఖం పట్టును. చలి ప్రారంభమగును. తీరప్రాంతము నందు సముద్రము ఉప్పోంగును. అల్లకల్లోలము లేర్పడును. చలితో కూడిన వర్షములు పడును.

అనూరాధ కార్తి :- తేది 20-11-2022 మొదలు 3-12-2022 వరకు అర్ధజలం ఎలుక వాహనం ఆకసము మేఘావృతమై యుండును ఉత్తరాంధ్ర తెలంగాణలోను విపరీతమైన చలి యుండును. 22,23,28,29,30,1,2,3 తేదీలలో మంచువర్షము కురియును చలికి ప్రజలు నోత్తురు.

జ్యేష్ఠ కార్తి :- తేది 3-12-2022 మొదలు 16-12-2022 వరకు నిర్జలం ఏనుగు వాహనం. 3,4,7,8,9,11,12,13 తేదీలలో చలిబాధ అధికముగా యుండును. పైరగాలులు వీచును. మంచు విస్తారముగా కురియును. ఉత్తరప్రదేశ్ బీహార్ ప్రాంతముల యందు చలి తీవ్రత వల్ల జననష్టమేర్పడును.

మూల కార్తి :- తేది 16-12-2022 మొదలు 29-12-2022 వరకు పాదజలం కప్ప వాహనం. తుఫానుల ప్రభావముచే కోస్తాంధ్ర ఒరిస్సా, నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు, తమిళనాడు ప్రాంతముల యందు వర్షములు కురియును. 18,19,20,25,26,27 తేదీలలో చెదురుమదురుగా వర్షములుండును. ఈదర గాలులు బాగా వీచును. చలి యధికముగా నుండును.

పూర్వాషాఢ కార్తి :- తేది 29-12-2022 మొదలు 11-1-2023 వరకు పూర్ణజలం బల్లె వాహనం 30,31,4,5,7,8,9,10 తేదీలలో ఉత్తర భారత మందు మంచుకొండలు విరుగును. అల్పద్రోణి ప్రభావమధికము అంటువ్యాధులు చలిజ్వరములు ఉత్తర భారత మందు చలి అధికముగా నుండును.

ఉత్తరాషాఢ కార్తి :- తేది 11-1-2023 మొదలు 24-1-2023 పూర్ణజలం ఏనుగు వాహనం. 15,16,21,22,23 తేదీలలో చలి ఎక్కువగును. ఈదురు గాలులు మంచు కురియును. చిరుజల్లులు కల్గి ప్రజలు వ్యాధిగ్రస్థులగుదురు. తుషార వృష్టి కలుగును.

శ్రవణ కార్తి :- తేది 24-1-2023 మొదలు 6-2-2023 వరకు నిర్జలం కప్ప వాహనం. ఆకాశం మబ్బులతో కప్పబడి యుండును. అల్ప ద్రోణి ప్రభావం ఉండును. 26,27,31,1,4,5,6 తేదీలలో తుషార వృష్టియు చలి అధికము. మంచు విస్తారముగా కురియును.

ధనిష్ఠ కార్తి :- తేది 6-2-2023 మొదలు 19-2-2023 వరకు పాదజలం ఎలుక వాహనం. రాత్రిపూట చలియధికము అల్పద్రోణి ప్రభావం యుండును.

శతభిష కార్తి :- తేది 19-2-2023 మొదలు 5-3-2023 వరకు నిర్జలం ఏనుగు వాహనం వాతావరణములో మార్పులుండును. ఆకాశం నిర్మలముగా నుండును. చలి పూర్తిగా తగ్గును. ఎండలు ప్రారంభమగును.

పూర్వాభాద్రకార్తి :- తేది 5-3-2023 మొదలు 18-3-2023 వరకు పూర్ణజలం కప్ప వాహనం. దేశబేధము వల్ల ఉరుములతో కూడిన వర్షములు కురియును. వాయువుతో కూడిన వర్షములు పడును అల్పద్రోణి ప్రభావం ఉండును. వాతావరణం అల్లకల్లోలముగా నుండును.

ఉత్తరాభాద్రకార్తి :- తేది 18-3-2023 మొదలు వత్సరాంతము వరకు నిర్జలం ఎలుక వాహనం. ఎండలు హెచ్చును ఉష్ణోగ్రతలు బాగా పెరుగును. వేడి యధికము ప్రజలకు బాధలుండును. దేశబేధమున రాళ్ళ వర్షములు పడును.

మార్కెటు ధరలు

వివరణ :- ఈ క్రింద సూచింపబడుచున్న ధరలు చంద్రోదయం గ్రహసంచారముల ననుసరించి వ్రాయబడినవి యివి సూచితములు వ్యాపారులు గ్రహించి సమయానుకూల నిర్ణయములు తీసుకొని అధిక లాభములు ఆర్జింతురు గాక!

చైత్రమాసం :- ఇనుము, సిమెంటు ఇత్తడి రాగి బంగారము వెండిలోహపు వస్తువులు కలప మిర్చి తగరము నార కందులు కుంకుమ సీసము రంగులు మాంసము మత్తు పానీయములు ప్రత్తి కాగితము గోనె సంచులు అపర ధాన్యములు యంత్ర పరికరములు నూలు, విద్యుత్తు పరికరములు ద్రావకముల ధరలు యధికము పండ్లు, పువ్వులు, కొబ్బరి, కూరగాయలు ఉల్లి ధరలు నిలకడగా యుండవు.

వైశాఖ మాసం :- ఎలక్ట్రానిక్ వస్తువులు బంగారం వెండి వజ్ర వైడూర్యములు రత్నములు గోధుమలు మొక్కజొన్న శనగలు ఆభరణములు ధనియాలు వస్త్రములు ప్రత్తి జీలకర్ర ఆవాలు యినుము సిమెంటు వస్తువులకు ధరలు అధికము శీతల పానీయములు దూది, మిర్చి, బియ్యం, వేరుశనగ నిత్యావసర వస్తువులకు ధరలు సరసముగా నుండును.

జ్యేష్ఠ మాసం:- మిర్చి, ధాన్యము బియ్యం చెరకు అరటి ఆవాలు వెల్లుల్లి పసుపు కందులు పాలు, నూనె వస్తువులు రసాయన వస్తువులు దోస నారింజ కాగితము ఉక్కు బంగారము రాగి వెండి ఇత్తడి కంచు ఇనుము లోహపు వస్తువులు ఎరువులు పెట్రోలు డిజిల్ గ్యాస్ ధరలు అధికముగా నుండును. ఎలక్ట్రానిక్ వస్తువులు కంప్యూటర్లు సెల్‌ఫోన్లు ధరలు తగ్గుముఖం పట్టును. కలప మాంసము మత్తు పదార్థములు గృహ నిర్మాణం వస్తువులకు ధరలు పెరుగును.

ఆషాఢమాసం :- పంచదార చెరకు బియ్యం పాలు అల్లము ద్రాక్ష సుగంధ ద్రవ్యములు రసాయనిక ఎరువులు, గోధుమలు చెరకు ఉన్ని వరి వేరుశెనగ శనగలు పసుపు ధరలు అధికముగా యుండును. బంగారము, వెండి, రాగి, యిత్తడి ధరలు సరసముగా నుండును.

శ్రావణమాసం :- నవరత్నములు బంగారము వెండి రాగి యిత్తడి ధాతువస్తువులు ముత్యములు పగడములు పప్పుధాన్యములు గోధుమబియ్యం, టెంకాయలు, తేనె, బెల్లం రస వస్తువులు నువ్వులు ఆవాలు చింతపండు, ప్రత్తి నూలు కందులు పెసలు శెనగలు చందనము అలచందలు బోబ్బర్లు పంచదార నువ్వుల నూనె సిమెంటు ధాన్యజాతులు పుష్పములకు ధరలధికముగా నుండును.

భాద్రపద మాసం :- మత్తు పానీయములు దుంపధాన్యము కరెంటు వస్తువులు బియ్యం ధాన్యము మాంసము చేపలు చర్మములు వక్కలు జీడిపప్పు రాగులు ముత్యము లోహపు వస్తువులు చింతపండు చమురు గింజలు బొబ్బర్లు స్టీలు ఇనుము ఇత్తడి కంచు రాగి రాతెండి మెడికల్ ఫ్యాన్సీ వస్తువులు రవాణా ధరలు అధికము కూరగాయలు రస వస్తువులకు రంగులు పువ్వులు మొదలగు వాటికి ధరలు సరసము.

ఆశ్వయుజమాసం :- బంగారం వెండి రస వస్తువులు మణులు నూలు వస్త్రములు శెనగపిండి పంచదార బెల్లం పట్టు వస్త్రములు సెంటు పన్నీరు నూనెలు మత్తు పదార్థములు మసాల వస్తువులు పాలు పెరుగు నెయ్యి ప్రత్తి నూలు తీపి పదార్థములు విస్తళ్ళు రవ్వ శోంఠి మొదలగు వస్తువులకు ధరలు పెరుగును చందనము కొబ్బరి అరటి కూరగాయలు నిత్యావసర వస్తువులకు పండ్ల జాతులకు ధరలు తక్కువగా యుండును.

కార్తీక మాసము :- అలచందలు పెసలు జొన్నలు ఉలవలు కొబ్బరి శనగలు పచ్చలు రత్నజాతులు వైద్యపు మందులు కందులు మినుములు మొక్కజొన్న కొర్రలు చింతపండు ఉల్లిపాయలు పెట్రోల్ డిజిల్ కంబళ్ళు కలప కాఫీ టీ పోడి సగ్గుబియ్యం సాంబ్రాణి అలంకారపు వస్తువులకు ధరలు అధికము నువ్వులు ప్రత్తి రాగి ఇత్తడి బంగారము వెండి లోహపు వస్తువులు నిత్యావసర వస్తువులు ఇటుకలు కలప సిమెంటు కాగితముల ధరలు తగ్గును.

మార్గశిర మాసము :- ముల్లు ధాన్యము ముతకధాన్యము గోధుమలు ఆవాలు జీలకర్ర మసాల వస్తువులు మిర్చి మిరియాలు సన్ననిధాన్యము నెయ్యి నూనె నువ్వులు ప్రత్తి దూది నూలు రసాయనపు టెరువులు వారసంచులు కెంపులు రత్నములు కాపిగింజలు సున్నం రంగులు కలప ఇసుక సిమెంటు పసుపుకొమ్ములు బంగారం వెండి ధరలు పెరుగును అనేకవస్తువులపై ధరలు అధికమగును.

పుష్యమాసము :- రవాణా చార్జీలు మినుములు ఉలవలు నువ్వులు ఇనుము మాంసము మత్తు పదార్థములు బియ్యం కొబ్బరి చింతపండు బొగ్గు కలప స్టీల్ గోధుమపిండి ఉల్లిపాయలు ఉప్పు చెఱుకు తాఫి పనిముట్లు కంప్యూటర్ మెడికల్ ధరలు పెరుగును. ఫ్యాన్సీ వస్తువులు అలంకారపు వస్తువులు ధరలు సరసము.

మాఘమాసము :- చింతపండు కాగితము కలప కంప్యూటర్లు వెండి, బంగారము గోధుమలు మిర్చి ఆవాలు పొట్టుధాన్యములు చర్మములు రత్నములు లోహములు పప్పు వస్తువులు కందులు మినుములు ఇత్తడి లోహములు గాజులు అలంకారపు వస్తువులకు ధరలు అధికమగును.

ఫాల్గుణ మాసము :- బంగారం వెండి ఇత్తడి కంచు రాగి నవరత్నములు పగడము కందులు మిర్చి బెల్లం నెయ్యి పంచదార చింతపండు కుంకుళ్ళు కర్పూరం ధాతువులు రసాయనిక మందులు ఎరువులు పండ్లు మేకలు చెరకు పాదరసము లోహపువస్తువులు విలాసవస్తువులు జీడిపప్పు, ద్రాక్ష, అల్లం, మసాలా, వేరుశనగ బియ్యం మొదలగు వస్తువులకు ధరలు పెరుగును.

మేషాది ద్వాదశ రాశి ఫలితములు

వివరణ : ఈ గ్రహచార ఫలములు 108 మందికే సూచితము. కోట్లాది జనాభా గల దేశమందు వీనినే ప్రమాణముగా ఎంచుకోకూడదు. ప్రతివారి జనన సమయమునగల గ్రహఫలములే వాస్తవము. జన్మ నక్షత్రమునకు సూచితములు. నామనక్షత్రములతో చూచుకొను వారికి 10% ఫలితములు కలుగును. అశుభ ఫలములు కలిగినపుడు తగిన శాంతి చేసుకోవలెను. శుభములైనను అశుభములైనను ఒకరికే వర్తించవు. జాతక ఫలము వయస్సు వృత్తిననుసరించి ఉండును. సర్వభూతములయందు దయకలిగి సత్యధర్మములు కలవారికి కష్టములు కలుగవని గ్రహించవలెను.

మేషరాశి :- (చు, చె, చో, ల, లీ, లు, లే, లో, ఆ)

ఈ అక్షరములు కల ఈ రాశివార్కి ఆదాయం 14, వ్యయం 14 పూజ్యం 3 అవమానము 6. ఈ రాశివారి స్త్రీ పురుష లక్షణములు :- అభిమానవంతులు, తీవ్ర కోపం, ఆలోచన తక్కువ. చేయుపనులందు ఆలస్యమును సహించరు. ఇతరులకు లొంగియుండరు. ప్రక్కవాళ్ళ విషయం పట్టించుకోరు. పొగడ్తలకు లొంగగలరు. కోరికలు ఎక్కువ కాని నెరవేరుట తక్కువ. చిన్న తనమున అనేక కష్టములు పడి పైకి వచ్చుదురు. ప్రతి విషయంలోను నిదానం తక్కువ. ముక్కు సూటిగా పోవటం నిజాయితీగా బ్రతకాలి అనే మనస్తత్వము కల్గి ఉందురు. తొందరపాటు పనులు, అవసరమైతే అబద్ధమాడుటకు సందేహించరు. ధైర్య సాహసములు కలవారు నిర్మొహమాటంగా మాట్లాడుట ఎవరికి భయపడకపోవుట అహంభావమదికము స్వతంత్ర అభిప్రాయములు, సహనము ఓర్పు వినయము లౌకిక జ్ఞానము అలవరచుకొనినచో జీవితమున అపజయములు కలుగవు.

ఈ రాశి వార్కి 12లో గురువు 11లో శని 1లో రాహు 7లో కేతువు సంచారము చేత చేయు వృత్తి ఉద్యోగ వ్యాపార వ్యవహార రంగాల వార్కి మిశ్రమ ఫలితములుండును. నూతన పనులు తలపెట్టుట బంధుమిత్రుల కలయిక ఆరోగ్యము ధనలాభము సంతానప్రాప్తియు సంతోషమధికము. ప్రయత్నకార్యముల యందు జయము శుభకార్యములు చేయుటవలన ధన వ్యయము పశు నష్టము స్థానచలన సూచనలు తరచు ప్రయాణములు కోర్టు వ్యవహారముల యందు జయము పుణ్యతీర్థ సందర్శనము తీర్థయాత్రా ఫలప్రాప్తియు ఆరోగ్యము సంతోషము వ్యవసాయదారులకు నూతన పంటలు కల్సివచ్చుటయు. విద్యార్థులకు పరీక్షల యందు విజయము ఫైనాన్స్ కాంట్రాక్టు. బ్రోకర్స్ రంగాల వారు నూతన ఆలోచనలతో వ్యాపారాలు సాగించుదురు. వస్త్ర, ఫ్యాన్సీ, కిరాణా, వ్యాపార రంగాల వార్కి ధనాదాయము అధికంగా ఉండును. మధ్యం ప్రత్తి జోళ్ళ వ్యాపారులకు అధికారుల వత్తిడి యున్నను వ్యాపారములు సాగును. సినీ రంగాల వార్కి కళాకారులకు ప్రభుత్వ పథకములు వచ్చి ఆదాయము కల్గును జ్యోతిష వాస్తు పురోహితులు తమ ప్రజ్ఞ చేత సమాజము నందు గౌరవము పెరిగి సంతోషముతో నుందురు. వైద్యులు, న్యాయవాదులు, ఇంజనీర్లు మొదలగు వారికి ఉన్నత వ్యక్తుల పరిచయముల వలన లాభములు పెరుగును. కంప్యూటర్ రంగాల వారికి అధికముగా లాభములుండును. రాజకీయ నాయకులకు జాగ్రత్త యవసరము. స్త్రీలకు

ధనయోగము ఈ సం॥రము అధికముగా యున్నందున సుఖసంతోషములతో జీవనము సాగించగలరు. మధుర పదార్థ భక్షణము విదేశ సంచారము నూతన ఆభరణముల కొనుగోలు సహోదరులతో కలహములుండును. కుటుంబ ఆర్థిక విషయముల యందు జాగ్రత్త యవసరము. ఈ రాశి వారు ప్రతి నిత్యము శ్రీరామ రక్షాస్తోత్రము పఠించిన శుభములు కలుగును. ఈ రాశి వారికి మంగళ, గురు, శుక్రవారములు అనుకూలంగా ఉండును. 9, 18, 27 తేదీలు అనుకూలము 12, 15, 21, 24, 29, 30 తేదీలు మధ్యమము అశ్విని వారు వైడూర్యము భరణి వారు వజ్రము కృత్తిక వారు కెంపును ధరించి శుభఫలములు పొందగలరు.

వృషభరాశి :- (ఈ, ఉ, ఏ, ఓ, వా, వీ, వు, వే, వో)

ఈ అక్షరములు కల ఈ రాశివార్కి ఆదాయం 8, వ్యయం 8 పూజ్యం 6 అవమానము 6. ఈ రాశివారి స్త్రీ పురుష లక్షణములు :- స్థిరమైన ఆలోచనలు కల్గియుందురు. సంఘములో పరిచయములు అధికము మంచి ఆలోచనాపరులు ఏదైనా అవమానము జరిగితే మనస్సులో పెట్టుకొని సమయం వచ్చినప్పుడు ప్రతీకారం తీర్చుకోవటం వీరి లక్షణము. ఆత్మస్థైర్యం ఎక్కువ అచంచలమగు నిశ్చయత్వము దయా దాన గుణము క్షమాగుణము మంచి వస్త్రములు శుచియైన ఆహారము గ్రహించుటయందు అభిరుచి స్థిరత్వము. ఆనందము ధృడత్వము వాత్సల్యము విలాసవంతులు జీవితము సుఖముగా వుండును. సంపాదన బహువిధములుగా ఉండును. స్వలాభ బుద్ధి సమయము కాని పట్టుదల వలన కొన్ని నష్టములు కూడా వచ్చును.

ఈ రాశి వార్కి 11లో గురువు, 10.9లో శని, 12లో రాహువు, 6లో కేతువు సంచారము చేత చేయువృత్తి ఉద్యోగ వ్యాపార వ్యవహారముల యందు మిశ్రమ ఫలితములుండును. సంఘమున గౌరవాభివృద్ధియు కుటుంబము నుందు సౌఖ్యము ఆరోగ్యము దేహసౌఖ్యము స్త్రీసౌఖ్యము పుత్ర మిత్ర కళత్రాదులతో సౌఖ్యము ఆర్థిక వ్యవహారముల యందు కొంత అనిశ్చితి యున్నను చివరలో చక్కగా సాగును. సమస్యలధికముగా వచ్చినను సానుకూలంగా పరిష్కారమవుతాయి. ఉద్యోగ రంగాల వారికి వ్యతిరేకత లధికము. మంచి ఆలోచనలున్నను బద్ధకము చేత ముందుకు సాగవు క్రయవిక్రయముల యందు జాగ్రత్తగా మెలగవలయును. ప్రయత్నిస్తే అనుకున్న పనులు నెరవేరును. ఆత్మీయులతో ఆనందము కుటుంబమున శుభకార్యాచరణము బంధుమిత్రుల కలయిక నూతన వస్తువులు, విలువైన ఆభరణముల కొనుగోలు వ్యవసాయదారులకు అనుకూలంగా పంటలు కలిసి వచ్చుటయు. కిరాణా ఫ్యాన్సీ వస్త్ర వ్యాపారులకు ధనాదాయము అధికముగా ఉండుటయు మధ్యం ప్రత్తి వ్యాపారులకు అభివృద్ధియు, కాంట్రాక్టర్లు ఫైనాన్స్ బ్రోకర్ వ్యాపార రంగాల వారికి ఉత్సాహవంతమైన ఉత్తేజమయిన కాలమని చెప్పవచ్చును. వైద్య ఇంజనీర్ న్యాయవాద రంగాల వారికి స్వార్థ ప్రయోజనములధికము రాజకీయ నాయకులకు ప్రజల శ్రేయస్సు కన్నా ఇతర విషయములయందు వ్యామోహము ఎక్కువగా నుండును. సినీ కళాకారులకు మధ్యమము, పురోహిత జ్యోతిష వాస్తు పండితులకు సామాన్యకాలము నూతన వ్యక్తుల కలయిక పుణ్యతీర్థ సందర్శనము తీర్థయాత్రా ఫలప్రాప్తియు యజ్ఞ యాగాది క్రతువులలో పాల్గొనుట ధనలాభములకు తరచు అవాంతరములు కలుగుటయు నేత్రముల బాధలు శత్రుమూలమున భయము. తరచు ప్రయాణములుండును. ఈ రాశి వారు ప్రతినిత్యము ఆదిత్య హృదయము గాయత్రీ రామాయణము పఠించిన మేలు కలుగును. ఈ రాశి వారికి మంగళ, గురు, శుక్రవారములు 7,15,24 తేదీలు శుభదాయకము. 3,9,12,18,21,27,30 తేదీలు అనుకూలముగా నుండును. కృత్తిక వారు కెంపును, రోహిణి వారు ముత్యమును మృగశిర వారు పగడమును ధరించి శుభ ఫలితములు పొందగలరు.

మిధున రాశి :- (కా, కి, కూ, ఘం, జ్ఞ, ఛ, కె, కో, హ)

ఈ అక్షరములు కల ఈ రాశివార్కి ఆదాయం 11, వ్యయం 5 పూజ్యం 2 అవమానము 2. ఈ రాశి వారి స్త్రీ పురుష లక్షణములు :- ఏకాగ్రత తక్కువ చురుకుధనము ఎక్కువ. ఎప్పుడును ఆలోచించుదురు. బుద్ధిశ్చాంచల్యం చక్కని వాక్చాతుర్యము హాస్య సంభాషణ అనేక విషయాలలో ప్రజ్ఞ కలిగి ఉండడం స్త్రీ క్రీడలయందాసక్తి, పరోపకార పరాయణులు, డబ్బు, పేరు, కీర్తి, ప్రేమ, ఉద్యోగం అంతస్తులు వేటితోను వీర్కి సంతృప్తి ఉండదు. జ్ఞాపశక్తి యధికము మంచి వాగ్ధోరణి. హాస్య ప్రియత్వము, గర్వము భక్తి పారవశ్యమధికము, అధికార భోగ భాగ్యములు, వ్యక్తుల యొక్క పరిస్థితులను బట్టి మంచి చెడులాలోచించు స్వభావము అదృష్టము చంచలముగ నుండును. జీర్ణకోశ సంబంధ వ్యాధులు లివరు మూత్రపిండ విషయములందు జాగ్రత్తయవసరము.

ఈ రాశి వార్కి 10లో గురువు 9,8లో శని 11లో రాహువు 5లో కేతువు సంచారము చేత చేయు వృత్తి ఉద్యోగ వ్యాపార వ్యవహారముల యందు మిశ్రమ ఫలితములుండును. భోజన సౌఖ్యము నూతన వస్త్ర వస్తుప్రాప్తియు సుగంధ లాభములు ప్రయత్న కార్యములు చెడిపోవుటయు చేయువృత్తికి భంగము విచారమధికము బంధుమిత్ర విరోధము రోగభయము ధననష్టము ఆకస్మిక అపాయములు బంధు జనులను దూషించుట కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా లేకపోవడముచే మానసిక ఆందోళన ఉదర సంబంధ అనారోగ్యంతో బాధపడవచ్చు సోదర బంధు వర్గం నుండి శుభ సమాచారములందడము మంచి ఆలోచనతో ముందుకు వెళ్ళిన వ్యవహారములు సక్రమంగా నెరవేరుతాయి. ఉద్యోగ రంగాలవారు జాగ్రత్తగా వ్యవహరించవలయును. తీర్థయాత్రా ఫలప్రాప్తియు, పుణ్యతీర్థ సందర్శనము, శుభకార్యాచరణము, వ్యవసాయదారులకు పంటలు కలిసి వచ్చుటయు. కాంట్రాక్టు, బ్రోకర్లు ఫైనాన్స్ రంగాల వారికి నూతన పెట్టుబడులు కలిసి వచ్చుటయు వస్త్ర ఫ్యాన్సీ కిరాణా వ్యాపారులకు ఆదాయమున్నను ఋణబాధలుండును. పురోహిత జ్యోతిష వాస్తు రంగాల వారు గౌరవము కాపాడుకోనవలయును. వైద్య న్యాయవాద ఇంజనీరు రంగాల వారికి అధిక శ్రమలు జాగ్రత్త యవసరము. నూతన వ్యక్తులతో పరిచయములు కళాకారులకు మీడియా రంగాల వారికి అద్భుతమైన అవకాశాలు లభిస్తాయి. నూతన వస్తువుల ఆభరణముల కొనుగోలు రాజకీయ రంగాల వారికి ఇబ్బందులధికము. తరచు ప్రయాణములు స్థానచలన సూచనలు. కులాచారముల యందు శ్రద్ధయు. గతములో నిలిచిపోయిన పనులు నెరవేరుట ఆస్తి తగాదాలు పరిష్కారమవుతాయి అయినప్పటికీ వైరములు అధికంగా నుండును. విద్యార్థులు విశేష కృషి సల్పిన ఉత్తీర్ణత పొందుదురు. ఈ రాశి వారు ప్రతిరోజు శ్రీవిష్ణు కవచం పఠించిన శుభ ఫలితములుండును. ఈ రాశి వారికి ఆది,మంగళ,బుధ,గురు,శుక్ర,శని వారములు 2,3,4,5,9 తేదీలు శుభదాయకము. మృగశిర వారు పగడమును ఆర్ద్ర వారు గోమేధికమును, పునర్వసు వారు పుష్యరాగమును ధరించి శుభఫలితములు పొందగలరు.

కర్కాటకరాశి :- (హి, హు, హే, హో, ధా, డీ, డూ, డే, డో)

ఈ అక్షరములు కల ఈ రాశివారికి ఆదాయం 5 వ్యయం 5, పూజ్యం 5 అవమానము 2. ఈ రాశివారి స్త్రీ పురుష లక్షణములు :- మంచి రాజకీయ వేత్తలు. జీవితంలో జరిగిన అనుభవాలు అనుభూతులు మనస్సును ఒక విధంగా బయటపెట్టరు. ప్రతిది ఆలోచించడం వీరి లక్షణము. మనస్సు క్షణము కోపం క్షణము తాపము ఓర్పు తక్కువ ప్రేమ ద్వేషము అతి సూక్ష్మవిషయములయందు చక్కని

ఊహా కల్పనాశక్తి సమయము సందర్భము లేకుండా ఆవేశపడుట ఊహలకు తప్పులేకుండ అంచనాలు వేయు సామర్థ్యము కలవారు. చిత్తమయిన ప్రవర్తన అంతర శత్రువులుందురు. నియమబద్ధమైన జీవితము నిశ్చలమైన స్వభావముండదు. నమ్మకములుండవు. ఔదార్యముండదు. లలిత కళలందు అభిరుచి మంచి వాగ్ధాటి పైకి మెత్తగా కనిపించినా అవసరమైనప్పుడు ధైర్య సాహసాలు చూపిస్తారు.

ఈ రాశి వార్కి 9లో గురువు 8,7లో శని 10లో రాహువు 4లో కేతువు సంచారము చేత చేయు వృత్తి ఉద్యోగ వ్యాపార వ్యవహారముల యందు మిశ్రమ ఫలితములుండును. భూగృహ ధన ధాన్యలాభములు కులాచారముల యందు శ్రద్ధయు గృహలాభము భోజనసౌఖ్యము స్త్రీ సౌఖ్యము కుటుంబమున ఆనందము శుభకార్యాచరణము విందులు వినోదములు బంధుమిత్రుల కలయిక నూతన వ్యక్తుల పరిచయములు నూతన పనులు కలిసి వచ్చుట సంతానము ద్వారా ప్రగతియు కోర్టు వ్యవహారముల యందు జయము పుణ్యతీర్థ సందర్శనము తీర్థయాత్రా ఫలప్రాప్తియు విదేశ సంచారము ప్రయాణము లందు జాగ్రత్త యవసరము వాహన ప్రమాదములు అపమృత్యుభయము అనారోగ్యతలు. వ్యవసాయదారులకు పంటలు కలిసి వచ్చుటయు, విద్యార్థులకు విద్యయందు శ్రద్ధ అవసరము కిరాణా వస్త్ర ఫ్యాన్సీ వ్యాపారస్థులకు విశేషమైన వ్యాపారములతో ఆదాయము అధికంగా కలిసి వచ్చును. కాంట్రాక్టు బ్రోకర్లు ఫైనాన్స్ రంగాల వారు నూతన మార్గాల ద్వారా ఆదాయము కలిసి వచ్చుటయు సినీ కళాకారులకు ఆర్థిక విషయములయందు తగాదాలు వైద్య న్యాయవాద ఇంజనీరు రంగాల వారికి ఆదాయమధికంగా ఉండును. రాజకీయ నాయకులకు గుర్తింపు కలిగి పదవులు వచ్చు అవకాశమున్నది. పితృ ఋణ కార్యాలు నిర్వర్తించవలసి ఉండును క్రీడా రంగాల వారికి మార్పులుండును. ఉద్యోగస్థులకు స్థిరత్వ మేర్పడును. దూరదేశ సంచారము మహాభయము ఆకస్మిక అపాయములు నూతన వ్యక్తుల నమ్మరాదు దైవచింతన యవసరము శరీరమున వాతరోగ భయములు స్త్రీ మూలక కలహా కారణములు కలుగుటయు శత్రుమూలమున భయము అకాల భోజనము తీవ్ర వ్యతిరేకతలుండును కావున ఈ రాశి వారు సుందరకాండ సప్తసర్గ పారాయణమొనరించిన అశుభములు తొలగి శుభములు చేకూరును. ఈ రాశి వారికి ఆది,బుధ వారములు శుభప్రదములు. సోమ,మంగళ,గురు,శుక్ర వారములు 1,11,20,29 తేదీలు యోగదాయకములు. పునర్వసు వారు పుష్యరాగమును పుష్యమివారు నీలమణిని ఆశ్లేష వారు పచ్చను ధరించి శుభ ఫలితములు పొందగలరు.

సింహరాశి :- (మ, మీ, ము, మే, మో, టా, టీ, టు,టే)

ఈ అక్షరములు కల ఈ రాశి వార్కి ఆదాయం 8, వ్యయం 14, పూజ్యం 1 అవమానము 5. ఈ అక్షరములు గల ఈ రాశి వారి స్త్రీ పురుష గుణములు :- విశాలహృదయము అభిమానవంతులు పరోపకార గుణము కలవారు. పోగడ్తలకి లొంగిపోతారు. ఎంత త్వరగా కోపం వస్తుందో అంత త్వరగా కోపం పోతుంది. మర్యాద జరగకపోయినా పర్వాలేదు. కాని అవమానము మాత్రం జరిగితే సహించరు. అభిమానము, పట్టుదల ఆదర్శము అందరిని మించవలెనను కుతూహలము చురుకుదనము తొందరపాటు పశ్చాతాపము పరాక్రమ శాలురు అలంకారప్రియులు అహంభావం ఎక్కువ గర్వం తగ్గించుకుంటె రాణించగలరు. దృఢమైన అభిప్రాయాలు ఆలోచనలు ఉంటాయి. గృహ అలంకరణయందు పరిశుభ్రంగా ఉంచుటలోను ఎక్కువ శ్రద్ధవహించగలగుతారు.

ఈ రాశి వార్కి 8లో గురువు, 7,6లో శని, 9లో రాహువు, 3లో కేతువు సంచారము చేత చేయు వృత్తి ఉద్యోగ వ్యాపార వ్యవహారముల యందు మిశ్రమ ఫలితములుండును. ధనధాన్య నష్టము పశునష్టము త్రిప్పుటయు చేయు పనుల యందు ఆటంకములు అపకీర్తియు మనస్తాపము సహోదరులతో కలహము వివిధ రూపముల కష్టములు రోగభయము దూరదేశ సంచారము మనోవిచారము మహాభయము కుటుంబమునందు చిక్కులు రాజాగ్ని చోర బాధలు అధైర్యము తేజోహీనతయు కఠినముగా మాటలాడుటయు కోపమధికము హద్దుమీరి ప్రవర్తించుటయు జాగ్రత్తగా మెలగవలయును సోదర బంధు వర్గముతో విబేధములు వచ్చినను సమసిపోతాయి సత్సాంతానము, కోర్టు వ్యవహారముల యందు జయము, నూతనపనులు తలపెట్టుట వ్యవసాయదారులకు పంటలు కలిసి వచ్చుటయు విద్యార్థులు పరీక్షల యందు ఉత్తీర్ణతయు ఫ్యాన్సీ కిరాణా వస్త్ర వ్యాపారులకు అభివృద్ధియు మధ్యం ప్రత్తి వ్యాపారస్థులకు విశేషమైన ఆదాయము కాంట్రాక్టర్లు ఫైనాన్స్ బ్రోకర్లు వ్యాపారస్థులకు ఆదాయము తక్కువగా నుండును. వైద్య న్యాయవాద ఇంజనీర్ రంగాల వారికి ఆశించిన దాని కన్నా ఎక్కువ సంపాదన యుండును రాజకీయ నాయకులకు విశేష యోగములుండును. నూతన గృహనిర్మాణము శుభకార్యాచరణము. పట్టుదలతో కార్యాలు పూర్తి చేసుకోవచ్చును. నూతన వ్యక్తుల పరిచయములుండును. బంధు మిత్రులతో జాగ్రత్తగా మెలగవలయును. పరోప కార్యములు చేయుట అకాల భోజనము ధర్మకార్యాచరణము పుణ్యతీర్థ సందర్శనము తీర్థయాత్రా ఫలప్రాప్తియు ఆస్తుల పంపకములు జాయింట్ వ్యాపారములు కలిసి రావు. తీవ్ర వ్యతిరేకతలుండును. ఈ రాశి వారు ప్రతినిత్యము సుందరకాండ సప్తసర్గ పారాయణము. ఆదిత్యహృదయము పఠించిన శుభములు చేకూరును ఈ రాశి వారికి ఆది,సోమ వారములు శుభప్రదములు. 1,4,10,13,19,22 తేదీలు యోగప్రదములు. మఖవారు వైడూర్యమును పుబ్బవారు వజ్రమును, ఉత్తర వారు కెంపును ధరించి శుభ ఫలితములు పొందగలరు.

కన్యారాశి :- (తో, పా, పి, పూ, ష, ణా, ఠ, పె, పో)

ఈ అక్షరములు కల ఈ రాశి వార్కి ఆదాయం 11, వ్యయం 5, పూజ్యం 4 అవమానము 5. ఈ రాశివారి స్త్రీ పురుష లక్షణములు :- ఈ రాశి వారి స్త్రీ పురుష గుణములు :- వాత్సల్యము, బంధుప్రేమ, అభిమానము, మనస్సు సౌకుమార్యము, గృహమునందు సౌఖ్యము, సున్నితమైన పనితనము చూపించుట, ఆరోగ్యమును గూర్చిన దిగులు హెచ్చుగా ఉండును. సత్యవాక్కు కలవారు, విమర్శనా బుద్ధి కలవారు. ధనకాంక్ష అధికము. ఆహారము, శయనము, గృహములు, వస్త్రములు, కేశాలంకారము తీర్చి దిద్దుకొనుటయందెక్కువ కాలము వినియోగింతురు. మంచి తెలివి తేటలు కలిగి ఉందురు. పొదుపు ఎక్కువ ఎంతో కష్ట పడితే కాని డబ్బురాదు. ఎవరిమీద ఆధారపడకుండా స్వతంత్రంగా జీవించాలని ఆశిస్తారు. వీరికి అసభ్యకరమైన ప్రవర్తన, అసభ్యకర సంభాషణ నచ్చదు. ప్రతి చిన్న విషయానికి ఆందోళన పడటం వీరికి అలవాటు.

ఈరాశి వార్కి 7లో గురువు 6,5లో శని, 8లో రాహువు, 2లో కేతువు సంచారము చేత చేయు వృత్తి ఉద్యోగ వ్యాపార రంగాల వార్కి జయము. రాజకీయ వ్యవహారముల యందు జయము ఆరోగ్యము తేజస్సును బలము అనుకున్న పనులు నెరవేరుటయు ధనధాన్యలాభము బంధుమిత్ర సమాగమము నూతన గృహనిర్మాణము స్త్రీ సౌఖ్యము సంతోషము. వివిధ రూపముల ఆదాయము కలిసి వచ్చుటయు శరీర బలము కీర్తియు ప్రజలలో

మాట పలుకుబడితనము సర్వత్ర అనుకూలముగా నుండుట యున్నను తరచు ప్రయాణములు అపకీర్తి రాకుండా జాగ్రత్త పడుట యవసరము మానసిక ఆందోళన సోదరులతో సఖ్యత యవసరము ఆర్థిక ఇబ్బందులు ఆరోగ్య విషయము నందు జాగ్రత్త యవసరము బంధుమిత్రుల కలయిక గృహమున శుభకార్యాచరణము దైవ దర్శనము, పుణ్యతీర్థ సందర్శనము, తీర్థయాత్రా ఫలప్రాప్తియు విదేశీ సంచారము కోర్టు వ్యవహారముల యందు జయము. సంఘములో గౌరవము వ్యవసాయదారులకు పంటలు కలిసి వచ్చుటయు. విద్యార్థులు విద్యయందు ఉత్తీర్ణత నొందుదురు. రాజకీయ రంగాల వారికి గౌరవమధికము ఫ్యాన్సీ, కిరాణా, వస్త్ర వ్యాపారులకు ఆదాయమధికము మధ్యం ప్రత్తి వ్యాపారులకు ఆదాయము తక్కువగా నుండును. కాంట్రాక్టర్లు ఫైనాన్స్, బ్రోకర్లు వారలకు పెట్టుబడుల వలన అధికాదాయము వైద్య న్యాయవాద ఇంజనీరింగ్ వర్గాల వారికి విశేష లాభములుండును. సినీరంగ కళాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహములధికము ధర్మకార్యాచరణము సుగంధ లాభములు మధుర పదార్థ భక్షణము విందులు వినోదములు ఉల్లాసములు పురోహిత జ్యోతిష వాస్తురంగాల వారికి కీర్తి ప్రతిష్ఠలధికము నూతన వ్యక్తుల పరిచయములు నూతన పనులు తలపెట్టుట ప్రజలలో మాట పలుకుబడితనము కలుగును. ఈ రాశి వారు శ్రీమన్నారాయణ కవచము పఠించిన శుభములు కలుగును. ఈ రాశి వారికి బుధ, శుక్రవారములు 5,14,23 తేదీలు శుభయోగములు. ఉత్తరవారు కెంపును హస్తవారు ముత్యమును చిత్తవారు పగడమును ధరించిన శుభములు కలుగును.

తులారాశి :- (రా, రి, రు, రె, రో, తా, తీ, తు, తే)

ఈ అక్షరములు కల ఈ రాశి వార్కి ఆదాయం 8 వ్యయం 8 పూజ్యం 7 అవమానము 1. ఈ రాశి వారి స్త్రీ పురుష గుణములు :- తులాదండం లాగా వ్యవహరిస్తారు. సుకుమారమైన మనస్తత్వము సుఖజీవనము చక్కటి ప్రవర్తనయు చురుకుతనము ప్రశాంతమైన జీవితము ప్రశాంతమైన స్వభావము చక్కటి ప్రవర్తనము గౌరవము శుచి శుభ్రత అధికము. వినోద విలాసములు అధికంగా కష్టపడలేరు. అధిక సంచార ప్రియులు. క్రయ విక్రయములందు అభిరుచికలవారు బంధుప్రేమ అభిమానవంతులు ధనకాంక్ష అధికము అతి సూక్ష్మ గ్రాహికులు, గర్వమధికము, ఇతరుల కనుకూలముగా అభిప్రాయములను మలచుకుందురు. పొగడ్తలకు లొంగిపోవుదురు. తీవ్రమైన ఆపేక్ష కలవారగుదురు. నిజాయితీపరులు, అలంకార ప్రియులు, చిత్రమయిన లక్షణములు కల్గి ఉందురు.

ఈ రాశి వార్కి 6లో గురువు 5,4లో శని 7లో రాహువు, 1లో కేతువు సంచారము చేత చేయువృత్తి ఉద్యోగ వ్యాపార వ్యవసాయ రంగముల వార్కి సామాన్య ఫలితములుండును. కృషివరులకు స్వల్ప లాభము వృధాశ్రమయు శరీర అనారోగ్యతయు కుటుంబ కలహములు దేశ సంచారము రోగభయము ధన నష్టము. నానావిధ కష్టములు ప్రాప్తించుటయు సహోదరులతో కలహము జ్ఞాతి విరోధము మనస్తాపము భయము స్థానచలనము శరీర అనారోగ్యతయు దాయాదులతో విరోధము స్వజనులతో కలహము చోరాగ్ని రాజబాధలు భయమును కలుగును. తొందరపాటు పనికిరాదు. ఋణబాధలుండును జాయింటు వ్యాపారముల యందు జాగ్రత్తయవసరము. బంధుమిత్ర సహకారము లభించుట ఉద్యోగస్థులకు స్థానచలనములు సంతానము ద్వారా చిక్కులు చికాకులు కోర్టు వ్యవహారముల యందు జయము. ప్రభుత్వము ద్వారా గుర్తింపు లభిస్తుంది. వ్యవసాయ రంగాల వారికి పంటలు పండి ఆదాయము వచ్చును. వస్త్ర కిరాణా ఫ్యాన్సీ వ్యాపారులకు లాభములధికము. ఫైనాన్స్, బ్రోకర్ కాంట్రాక్టరు వ్యాపారులకు ఇతర మార్గముల ద్వారా ఆదాయము ప్రత్తి మధ్యం విక్రయదారులకు ప్రజల సహకారము ద్వారా పుష్కలమైన ఆదాయము వచ్చును. పురోహిత జ్యోతిష వాస్తు పండితులకు ఆదాయము మధ్యమము రాజకీయ నాయకులకు యోగము లధికము కుటుంబము నందు సుఖ సంతోషములు ధనధాన్యాభివృద్ధియు విద్యార్థులు విద్యయందు శ్రద్ధ సల్పిన పరీక్షలతో ఉత్తీర్ణత పొందుదురు. నూతన వస్తువులు ఆభరణముల కొనుగోలు ధైర్య సాహసాల వల్ల ప్రయత్న కార్యములు విజయవంతముగా నెరవేర్చు కొనవచ్చును. శుభకార్యచరణము పుణ్యతీర్థ సందర్శనము ధర్మకార్యాచరణము. దేవతా దర్శనములు అవసరము నూతన వ్యక్తుల నమ్మరాదు. స్త్రీ మూలక కలహ కారణములు వైద్య న్యాయవాద ఇంజనీరింగ్ వారలకు జాగ్రత్త యవసరము. ప్రతిరోజు దశావతారస్తోత్రము ఆదిత్య హృదయము పఠించిన శుభములు కలుగును. ఈ రాశి వారికి మంగళ, గురు, శుక్రవారములు 3,6,9,12,15,18,20,24,30 తేదీలు యోగ ప్రదములు. చిత్తవారు పగడమును స్వాతివారు గోమేధికమును విశాఖవారు పుష్యరాగమును ధరించి శుభ ఫలితములు పొందగలరు.

వృశ్చికరాశి :- (తో, నా, ని, ను, నే, నో, యా, యీ, యు)

ఈ అక్షరములుకల ఈరాశి వార్కిఆదాయం 2 వ్యయం 8 పూజ్యం 6 అవమానము 1. ఈ రాశి వారికి స్త్రీ పురుష గుణములు : వీరి లక్షణము చిత్రమైనదిగా యుండును. చిన్నతనమున తీవ్ర, అనారోగ్యములుండును. నిశ్చితాభిప్రాయముతో నుందురు. రహస్యములను బయటకు చెప్పరు మాటలు వాడిగ కఠినముగా వుండును. మనసు మాత్రం అతి సున్నితమైనది. స్నేహితులకు ప్రాణము ఇచ్చుటకైనను వెనుకాడరు. శారీరక మానసిక కష్టాలను ఓర్పుతో సహించగలుగుతారు. త్యాగబుద్ధి, నిర్మోహమాటము తీవ్రముగా విమర్శించడం కక్ష సాధించడం, పరోపకారం చేయడం ధైర్యమెక్కువ ఆత్మ విశ్వాసం సహనం కల్గి ఉంటారు. డబ్బు దారాళంగా ఖర్చు పెడతారు. తీవ్రంగా విమర్శిస్తారు. ఎవరికి భయపడరు. అభిప్రాయ బేధములు వచ్చినను సర్దుకు పోగలుగుతారు. మానసికంగా ఎంతో గట్టివారు. స్థిరచిత్తులు ఏదైనా అభిప్రాయము అడిగితే నిర్మోహమాటంగా చెప్పెస్తారు. ధైర్యం చొరవ త్యాగము ఆత్మ విశ్వాసము కల్గి ఉంటారు. మానసిక శ్రమలను ఓర్పుతో భరింపగలరు.

ఈ రాశి వార్కి 5లో గురువు 4,3లో శని 6లో రాహువు, 12లో కేతువు సంచారము చేత చేయు వృత్తి ఉద్యోగ వ్యాపార వ్యవహారముల యందు సుఖము సంతోషము జయము మిశ్రమ ఫలితములుండును. భూ గృహ ధన ధాన్యలాభములు సంపదయు చేయు పనుల యందు అభివృద్ధియు కుటుంబము నందు సౌఖ్యము సంతోషము సుఖ జీవనము ఆరోగ్యము బంధుమిత్ర సమాగమము నూతన గృహ నిర్మాణము సంతోషము రాజకీయ వ్యవహారముల యందు జయము. కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలముగా యున్ననూ అసంతృప్తి యధికము. సహోదరులతో కలహాము గృహమున శుభకార్యాచరణము భార్యాభర్తల మధ్య తగాదాలు వచ్చును. క్రయవిక్రయముల యందు కలిసి వచ్చుటయు. వ్యవసాయ రంగాల వారికి పంటలు పండిన ఆదాయము చేతికందకుండా ఉండును. వస్త్ర ఫ్యాన్సీ కిరాణా రంగాల వారికి వ్యాపారములు బాగా కలిసి వచ్చును. ఫైనాన్స్ కాంట్రాక్టు రంగాల వారికి జాప్యమధికము ప్రత్తి మధ్యం విక్రేతలకు అధికారుల వేధింపులు ఎక్కువగా నుండును. అయినప్పటికీ ధనము బాగా కలిసి వచ్చును. సినీ కళాకారులకు నిరూత్సాహము. ఆదాయము తక్కువ వైద్య ఇంజనీరింగ్ న్యాయవాద రంగాల వారికి ఆదాయమున్ననూ మనశ్శాంతి యుండదు. రాజకీయ నాయకులకు

